ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888


పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -195 పేజీలు - 8 వెల - 03/- శుక్రవారం 24 అక్టోబర్ 2025

# టెక్నాలజీ రంగంలో భవిష్యత్ ప్రణాళికలు

## 12 ప్రముఖ టెక్నాలజీ కంపెనీల సీఈఓలతో చంద్రబాబు రౌండ్‌టేబుల్ సమావేశం



- రాష్ట్ర ప్రభుత్వ పురోగామి విధానాలను వివరించిన ముఖ్యమంత్రి
- విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు హాజరు కావాలని ఆహ్వానం
- బిజీబిజీగా చంద్రబాబు రెండోరోజు పర్యటన
- అబుదాబిలో పలువురు పారిశాపారిశ్రామికవేత్తలతో భేటీ



**అమరావతి, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్ర అభివృద్ధి, పెట్టుబడులే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విదేశీ పర్యటనను కొనసాగిస్తున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా గురువారం అబుదాబీలో పర్యటించారు. అబుదాబీలోని పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ విభాగాల ప్రతినిధులతో సీఎం నారా చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మొత్తం తొమ్మిది కీలక మీటింగ్‌లు, విజిట్‌లలో సీఎం చంద్రబాబు బృందం పాల్గొనుంది. ముఖ్యంగా పెట్టుబడులపై స్థానిక పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. మిగతాది 2లో...

# మా కృషి వల్లే ఏపీకి గూగుల్

## హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధమే లేదు

### ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



అమరావతి, **అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)** హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003–04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు.
మిగతాది 2లో...

# వీడిన ఉత్కంఠ..

## బీహార్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్



- సీట్ల పంపకాలపై ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య వీడిన ప్రతిష్టంభన
- రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ అధికారిక ప్రకటన
- కూటమిలో ఆర్జేడీకి 143 అసెంబ్లీ స్థానాలు ఖరారు
- డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరు ప్రకటన
- కాంగ్రెస్ అధిష్ఠానం జోక్యంతో వివాదానికి తెర

**అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)** బీహార్ రాజకీయాల్లో గత కొన్ని వారాలుగా కొనసాగుతున్న ఉత్కంఠకు తెరపడింది. రానున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రతిపక్ష 'మహాఘటబంధన్' (మహాకూటమి) తన ముఖ్యమంత్రి అభ్యర్థిని అధికారికంగా ప్రకటించింది. ఆర్జేడీ యువనేత తేజస్వి యాదవ్ నాయకత్వంలోనే కూటమి ఎన్నికల బరిలోకి దిగనుందని స్పష్టం చేసింది. మిగతా 2లో..

# కలిసి పనిచేద్దాం

## . టాస్మానియా వర్సిటీతో మంత్రి లోకేశ్ కీలక చర్చలు

- ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల అభివృద్ధికి టాస్మానియా వర్సిటీతో చర్చలు
- ఏపీ విద్యార్థులకు ఆస్ట్రేలియాలో ప్లేస్‌మెంట్ కోసం ప్రత్యేక స్కిల్ ప్రోగ్రామ్స్
- విశాఖలో గ్లోబల్ సెంటర్ ఏర్పాటు చేయాలని బుపా సంస్థకు లోకేశ్ ఆహ్వానం
- రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన బుపా యాజమాన్యం



**అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ విద్యారంగాలను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తన ఆస్ట్రేలియా పర్యటనలో కీలక అడుగులు వేశారు. మెల్‌బోర్న్‌లో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన యూనివర్సిటీ ఆఫ్ టాస్మానియా (%ఖూూూ%) ప్రతినిధులతో ఆయన సమావేశమై, రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన పలు కీలక ప్రతిపాదనలపై చర్చించారు. ఏపీలో నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ పర్యటన సాగుతోంది. మిగతాది 2లో...



# తిరువూరు రచ్చ

- కలకలం రేపుతున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వాట్సాప్ స్టేటస్
- తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి, ఎంపీ కేశినేని చిన్ని మధ్య భగ్గుమన్న విభేదాలు
- టికెట్ కోసం చిన్ని అనుచరులకు డబ్బులిచ్చానంటూ కొలికపూడి సంచలన ఆరోపణ
- బ్యాంకు స్టేట్‌మెంట్‌ను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టిన ఎమ్మెల్యే
- వివాదంపై దృష్టి సారించిన టీడీపీ అధిష్ఠానం
- ఇద్దరు నేతలను మంగళగిరికి పిలిచిన పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

2లో

# ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం..

హైదరాబాద్,, **అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)**..తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారుమిగతాది 2లో...

# అందరూ కలసికట్టుగా ప్రచారం చేయండి




- భారీ మెజార్టీతో.. సునీత గెలవాలి
- వచ్చే 15 రోజులు కీలకం
- ఎర్రవల్లి ఫామ్ హౌస్లో కీలకనేతలతో భేటీ
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం వ్యూహంపై చర్చ

హైదరాబాద్, **అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)** రాబోయే 15 రోజులే కీలకమ ని, నేతలందరూ అందర్శిన మన్వయం చేసుకుంటే ఎన్నికల ప్రచారాన్ని తీవ్రతరం చేయాలని గులాబీ దళపతి కేసీఆర్ పార్టీ నేతలకు సూచించారు. పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేప థ్యంతో కేసీఆర్ ఎర్రవల్లిలో పలువురు పార్టీ నేతలతో గురువారం సమావేశమ య్యారు. మాజీ మంత్రులు హరీశ్ రావు, జగదీశ్ రెడ్డి, ఎర్రబెల్లి దయాక రావు. మిగతాది 2లో...

# నవంబర్ 1 నుంచి కొత్త నామినేషన్ రూల్స్..


## మారనున్న బ్యాంకు నిబంధనలు ఇవే!

- నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బ్యాంకింగ్ నామినేషన్ నిబంధనలు
- ఖాతాదారులు నలుగురి వరకు నామినీలను నియమించుకునే అవకాశం
- నామినీలకు ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకునే వెసులుబాటు



# తక్షణ సహాయ చర్యలు

- వర్ష ప్రభావిత జిల్లాలకు నిధుల విడుదల...
- దుబాయ్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు
- అక్కడి నుంచే భారీ వర్షాలపై సమీక్ష
- తక్షణమే విడుదల చేయాలని అధికారులకు ఆదేశం
- మంత్రులు, సీఎస్, కలెక్టర్లతో సీఎం టెలీకాన్ఫరెన్స్



**అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)** రాష్ట్రంలో పలు జిల్లాలను భారీ వర్షాలు ముంచెత్తుతున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రిచంద్రబాబు విదేశీ పర్యటనలో ఉన్నప్పటికీ పాలనను పరుగులు పెట్టించారు. దుబాయ్ నుంచే ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి, తక్షణ సహాయక చర్యలకు కీలక ఆదేశాలు జారీ చేశారు.
మిగతా 2లో..

# మా కృషి వల్లే ఏపీకి గూగుల్

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ సీఎం చంద్రబాబు మీద జగన్ ఈసారి సరికొత్తగా విమర్శలు చేశారు. ఈ విమర్శలు అంతకు ముందు ఎవరు చేసినా జగన్ మాత్రం ఎపుడూ తన నోట ప్రస్తావించలేదు. ఈసారి మాత్రం ఆయన బాబుని ఆయన చెబుతున్న మాటలను హైదరాబాద్ తో ముడి పెట్టి మరీ సెటైర్లు వేశారు. అసలు హైదరాబాద్ తో బాబుకు ఏమి సంబంధం అని జగన్ సూటిగా ప్రశ్నించారు. హైదరాబాద్ అభివృద్ధి తన క్రెడిట్ అని బాబు చెప్పుకునే హక్కు ఎక్కడిది అని నిలదీశారు.

**హైటెక్ సిటీ ఆయనది :**

హైటెక్ సిటీ అన్న ప్రతిపాదన ఆలోచన ఎగ్జిక్యూషన్ అంతా కాంగ్రెస్ కి చెందిన మాజీ సీఎం నేదురుమల్లి జనార్ధనరెడ్డిది అని జగన్ చెప్పుకొచ్చారు. నేదురుమల్లి ప్రభుత్వ రంగ సంస్థగా హైటెక్ సిటీని నిర్మించాలని ప్రతిపాదించారని ఆ విధంగా ఆయన హయాంలో వేగంగా అడుగులు పడ్డాయని అన్నారు. అంతే కాకుండా ఆరు ఎకరాలలో శంకుస్థాపన చేసింది కూడా నేదురుమల్లి అని గుర్తు చేశారు. అయితే చంద్రబాబు తా తరువాత సీఎం అయ్యాక హైటెక్ సిటీని ప్రభుత్వ రంగంలో కాకుండా ప్రైవేట్ రంగంలోకి తెచ్చారని అదంతా తన ఘనత అని ఈ రోజుకీ చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

జగన్ మరో ఆసక్తికరమైన విషయం చెప్పారు. చంద్రబాబు ఉమ్మడి ఏపీ సీఎం గా 2004లో దిగిపోయే నాటికి ఐటీ ఎగుమతులు కేవలం అయిదు వేల కోట్లు మాత్రమే అని చెప్పారు. అయితే 2004 నుంచి 2009 దాకా వైఎస్సార్ పాలించారని ఆయన హయాంలో ఐటీ ఎగుమతులు ఏకంగా 36 లక్షలకు ఎగబాకాయని అన్నారు. ఈ రోజున హైదరాబాద్ నుంచి ఐటీ ఎగుమతుల మొత్తం ఏకంగా రెండు లక్షల కోట్ల దాకా పెరిగింది అంటే ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలదే ఆ ఘనత అన్నారు. అయితే హైదరాబాద్ తో గత రెండు దశాబ్దాలుగా ఏ మాత్రం సంబంధం లేని చంద్రబాబు అంతా తన గొప్పతనం అని ఎలా చెప్పుకుంటారని ప్రశ్నించారు హైటెక్ సిటీని తెచ్చి శంకుస్థాపన చేసిన నేదురుమల్లి జనార్ధన్ పేరుని ఏ రోజూ బాబు ప్రస్తావించలేదని జగన్ విమర్శించారు. హైదరాబాద్ లో అసలైన అభివృద్ధి అన్నది వైఎస్సార్ హయాలోనే జరిగింది అని జగన్ చెప్పారు.

**నిజాలు చెప్పేది లేదు :**

చంద్రబాబు తన మొత్తం రాజకీయ జీవితంలో నిజాలు ఎపుడూ చెప్పింది లేదని జగన్ ఫైర్ అయ్యారు. ఆయన ఎవరో చేసిన దానిని తన ఘనతగా చెప్పుకోవడమే అలవాటు చేసుకున్నారని జగన్ అన్నారు. క్రెడిట్ చోరీ లో బాబు ఎపుడూ పీక్స్ లో ఉంటారని అభివృద్ధిలో పాలనలో మాత్రం వెరీ వీక్ అని జగన్ దెప్పిపొడిచారు. మొత్తానికి హైదరాబాద్ అభివృద్ధి విషయంలో బాబుకు ఏ మాత్రం సంబంధం లేదని జగన్ ఘాటైన విమర్శలే చేశారు. దీనిని టీడీపీ నుంచి కౌంటర్లు ఎలా వస్తాయో చూడాల్సి ఉంది.

# బీహార్ మహాకూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా తేజస్వి యాదవ్

(మొదటి పేజీ తరువాయి)

పాట్నాలోని మౌర్య హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి భాగస్వామ్య పక్షాల నేతల సమక్షంలో ఈ కీలక ప్రకటన వెలువడింది. రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి, బీహార్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌ఛార్జ్ అశోక్ గెహ్లాట్.. తేజస్వి యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటిస్తూ నిర్ణయాన్ని వెల్లడించారు. ఇదే సమయంలో డిప్యూటీ సీఎం అభ్యర్థిగా ముఖేశ్ సహానీ పేరును కూడా ఆయన ఖరారు చేశారు.

“తేజస్వి యాదవ్ ఒక యువ నాయకుడు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే వ్యక్తి. ఆయనకు సుదీర్ఘ రాజకీయ భవిష్యత్తు ఉంది. అందుకే, ఆయన నాయకత్వంలోనే ఈ ఎన్నికల్లో పోటీ చేయాలని మేమంతా నిర్ణయించాం” అని అశోక్ గెహ్లాట్ ఈ సందర్భంగా తెలిపారు.

సీట్ల పంపకాలు, సీఎం అభ్యర్థిత్వంపై ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీల మధ్య తీవ్రస్థాయిలో విభేదాలు తలెత్తిన విషయం తెలిసిందే. 2020 ఎన్నికల్లో కేవలం 19 సీట్లు గెలిచినప్పటికీ, ఈసారి కూడా తమకు 70 సీట్లు కేటాయించాలని కాంగ్రెస్ పట్టుబట్టింది. అయితే, కాంగ్రెస్ గత ప్రదర్శన దృష్ట్యా అన్ని సీట్లు ఇచ్చేందుకు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ సుముఖత చూపలేదు. దీంతో కూటమిలో ప్రతిష్టంభన ఏర్పడింది.

పరిస్థితి చేయిదాటిపోతుండటంతో కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగింది. సమస్య పరిష్కార బాధ్యతను అశోక్ గెహ్లాట్‌కు అప్పగించింది. బుధవారం పాట్నాకు చేరుకున్న ఆయన.. లాలూ ప్రసాద్ యాదవ్, రబ్రీ దేవి, తేజస్వి యాదవ్‌లతో సమావేశమై చర్చలు జరిపారు. ఈ చర్చల ఫలితంగానే కూటమిలోని అన్ని సమస్యలు పరిష్కారమయ్యాయని, అందరం కలిసికట్టుగా ఎన్నికల్లో పోరాడతామని గెహ్లాట్ ప్రకటించారు.

తాజా ఒప్పందం ప్రకారం, ఆర్జేడీ 143 స్థానాల్లో పోటీ చేయనుంది. ఈ నిర్ణయంతో నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయేను ఎదుర్కొనేందుకు మహాకూటమి ఐక్యంగా సిద్ధమైనట్టయింది. ఈ పరిణామం కూటమి ప్రచారానికి కొత్త ఊపునిస్తుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# గ్రూప్-1 పరీక్షను రద్దు చేయించండి

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కవిత లేఖ

హైదరాబాద్,**అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)**

తెలంగాణలో ఇటీవలే నియామక ప్రక్రియ పూర్తి చేసుకున్న గ్రూప్-1 పరీక్షపై తీవ్ర దుమారం రేగింది. ఈ పరీక్షను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాయడం సంచలనంగా మారింది. గ్రూప్-1 నియామకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని, రాష్ట్రపతి ఉత్తర్వులను సైతం ఉల్లంఘించారని ఆమె తన లేఖలో తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు సుమోటోగా విచారణ చేపట్టి, తగిన చర్యలు తీసుకోవాలని కవిత తన లేఖ ద్వారా సీజేఐని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొద్ది రోజుల క్రితమే హైదరాబాద్‌లోని శిల్పకళావేదికలో 562 మంది అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసిన నేపథ్యంలో కవిత ఫిర్యాదు ప్రాధాన్యత సంతరించుకుంది. గ్రూప్-1 పరీక్షల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని పలువురు విద్యార్థులు తన దృష్టికి తీసుకొచ్చినట్లు కవిత వెల్లడించారు. ప్రశ్నాపత్రాల అనువాదంలో (ట్రాన్స్‌లేషన్) లోపాల వల్ల ప్రొఫెసర్లు, లెక్చరర్లు సమాధాన పత్రాలను సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని, దీంతో మార్కుల్లో భారీ వ్యత్యాసాలు వచ్చాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆమె తెలిపారు. అంతేకాకుండా, ప్రిలిమ్స్ పరీక్షకు ఒక హాల్ టికెట్ నంబర్, మెయిన్స్ పరీక్షకు మరో హాల్ టికెట్ నంబర్ కేటాయించడం కూడా అనేక అనుమానాలకు తావిస్తోందని విద్యార్థులు ఆరోపిస్తున్నట్లు కవిత పేర్కొన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరిపి, గ్రూప్-1 పరీక్షను రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# తక్షణ సహాయ చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం దుబాయ్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, సంబంధిత మంత్రులు, జిల్లాల కలెక్టర్లు, ఆర్టీజీఎస్ అధికారులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వర్షాల తీవ్రత ఎక్కువగా ఉన్న నెల్లూరు, చిత్తూరు, ప్రకాశం జిల్లాలకు తక్షణ సహాయక చర్యల కోసం రూ. 2 కోట్ల చొప్పున అత్యవసర నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. మిగిలిన వర్ష ప్రభావిత జిల్లాలకు కూడా రూ. 1 కోటి చొప్పున నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. సహాయక చర్యలను మరింత వేగవంతం చేసేందుకు, కడప, నెల్లూరు, ప్రకాశం, తిరుపతి జిల్లాలకు రాష్ట్ర విపత్తు స్పందన దళాలను (ఎస్డీఆర్ఎఫ్) వెంటనే తరలించాలని ముఖ్యమంత్రి సూచించారు. నెల్లూరు జిల్లాలో పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, జాతీయ విపత్తు స్పందన దళాలను (ఎన్డీఆర్ఎఫ్) కూడా రంగంలోకి దించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్లకు సూచించారు.

# టెక్నాలజీ రంగంలో భవిష్యత్ ప్రణాళికలు

(మొదటి పేజీ తరువాయి)

అబుదాబీ నేషనల్ ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, అబుదాబీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ అహ్మద్ జైసిమ్ అల్ జాబీ, జీ 42 సీఈఓ మన్సూర్ అల్ మన్సూరీ, అబుదాబీ ఇన్వెస్ట్‌మెంట్ విభాగం ఛైర్మన్ ఖలీఫా ఖౌరీతో చంద్రబాబు భేటీ కానున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు, పారిశ్రామిక భాగస్వామ్యాలు, టెక్నాలజీ సహకారం వంటి అంశాలపై చర్చలు జరగనున్నాయి. అదే విధంగా లులూ గ్రూప్ సీఎండీ యూసఫ్ అలీ, అగితా గ్రూప్ సీఈఓ సల్మీన్ అల్ మెరీ, మస్దార్ సిటీ సీఈఓ మహ్మద్ జమీల్ అల్ రమాహిలతో సీఎం చంద్రబాబు ప్రత్యేక సమావేశాలు జరపనున్నారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్‌లో రిటైల్, ఇంధనం, పర్యావరణ అనుకూల ప్రాజెక్టులలో పెట్టుబడులపై చర్చ జరగనుంది. అబుదాబీలోని యాస్ ఐల్యాండ్ పర్యాటక ప్రాజెక్టులను సందర్శించి, ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగ అభివృద్ధి దిశగా ఆలోచనలు పంచుకోనున్నారు. చివరిగా, భారత కౌన్సిల్ జనరల్ నివాసంలో ముఖ్యమంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందుకు చంద్రబాబు హాజరుకానున్నారు.

# నవంబర్ 1 నుంచి కొత్త నామినేషన్ రూల్స్..

**మారనున్న బ్యాంకు నిబంధనలు ఇవే!**


**నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్న కొత్త బ్యాంకింగ్ నామినేషన్ నిబంధనలు**

**ఖాతాదారులు నలుగురి వరకు నామినీలను నియమించుకునే అవకాశం**

**నామినీలకు ఎంత వాటా ఇవ్వాలో కూడా నిర్ణయించుకునే వెసులుబాటు**

హైదరాబాద్, **అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)**

బ్యాంకు ఖాతాదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. డిపాజిట్ ఖాతాలు, సేఫ్టీ లాకర్లకు సంబంధించిన నామినేషన్ సౌకర్యాలలో కీలక మార్పులు తీసుకువచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం, ఖాతాదారులు ఇకపై ఒకరికి బదులుగా గరిష్ఠంగా నలుగురిని నామినీలుగా నియమించుకోవచ్చు. ఈ కొత్త విధానం నవంబర్ 1 నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం ఒక ప్రకటనలో



స్పష్టం చేసింది. బ్యాంకింగ్ చట్టాల (సవరణ) చట్టం 2025లో భాగంగా ఈ కొత్త నిబంధనలను ప్రవేశపెట్టారు. దీని ప్రకారం బ్యాంకు డిపాజిట్లకు నామినీలను రెండు విధాలుగా నియమించుకునే అవకాశం కల్పించారు. ఖాతాదారులు తమకు నచ్చిన విధంగా నలుగురు నామినీలకు ఒకేసారి లేదా ఒకరి తర్వాత మరొకరికి ప్రయోజనం అందేలా ఎంచుకోవచ్చు. అయితే, బ్యాంకుల్లోని సేఫ్ కస్టడీ వస్తువులకు, సేఫ్టీ లాకర్లకు మాత్రం ఒకరి తర్వాత మరొకరు అనే పద్ధతిలోనే నామినేషన్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది.

ఈ కొత్త విధానంలో మరో ముఖ్యమైన సౌలభ్యం కూడా ఉంది. నలుగురు నామినీలను ఎంచుకున్నప్పుడు, ఎవరికి ఎంత వాటా (శాతం) చెందాలో కూడా ఖాతాదారులే ముందుగా నిర్దేశించవచ్చు. అయితే, మొత్తం వాటాలన్నీ కలిపి 100 శాతానికి సమానంగా ఉండాలి. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో క్లెయిమ్ సెటిల్‌మెంట్లు చాలా సులభంగా, పారదర్శకంగా పూర్తవుతాయని ప్రభుత్వం భావిస్తోంది. డిపాజిటర్ల ప్రయోజనాలను కాపాడటం, కస్టమర్లకు సౌకర్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ మార్పులు చేసినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. బ్యాంకింగ్ చట్టాల సవరణ చట్టంలోని సెక్షన్లు 10, 11, 12, 13.. నవంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసింది. ఈ నిబంధనలను అన్ని బ్యాంకుల్లో ఒకే విధంగా అమలు చేయడానికి అవసరమైన ‘బ్యాంకింగ్ కంపెనీల (నామినేషన్) నిబంధనలు-2025’ను, సంబంధిత ఫారాలను త్వరలోనే విడుదల చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# తిరువూరు రచ్చ

**కలకలం రేపుతున్న తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వాట్సాప్ స్టేటస్**

**తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి, ఎంపీ కేశినేని చిన్ని మధ్య భగ్గుమన్న విభేదాలు**

**అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)**

అధికార తెలుగుదేశం పార్టీలో ఓ కొత్త వివాదం కలకలం రేపుతోంది. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని (శివనాథ్), తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మధ్య ఉన్న విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఎన్నికల టికెట్ కోసం ఎంపీ అనుచరులకు తాను డబ్బులు ఇచ్చినట్లు ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా ఆరోపించడం, అందుకు సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్‌ను తన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టడం తీవ్ర చర్చనీయాంశమైంది. టీడీపీ టికెట్ కోసం కేశినేని చిన్ని రూ. 5 కోట్లు అడిగారని కొలికపూడి ఆరోపించారు. ఎమ్మెల్యే టికెట్ కోసం డబ్బు ఇచ్చానంటూ, ఆ మేరకు బ్యాంక్ స్టేట్ మెంట్ ను తన వాట్సాప్ స్టేటస్ గా పెట్టారు. అయితే ఈ వివాదంపై టీడీపీ అధినాయకత్వం దృష్టి సారించింది. రేపు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో దీనిపై పంచాయితీ చేయనున్నారు. రేపు పార్టీ కార్యాలయానికి రావాలంటూ ఎమ్మెల్యే కొలికపూడిని, ఎంపీ చిన్నిని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పిలిచారు. పల్లా ఇద్దరితో చర్చించిన అనంతరం, ఈ వివాదాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి తగిన నిర్ణయం తీసుకోనున్నారు.

# కలిసి పనిచేద్దాం

(మొదటి పేజీ తరువాయి)

టాస్మానియా యూనివర్సిటీని సందర్శించిన మంత్రి లోకేశ్ కు, యూనివర్సిటీ డిప్యూటీ వైస్ ఛాన్సలర్ (అకడమిక్) ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్, ఫార్మసీ విభాగ అధిపతి ప్రొఫెసర్ గ్లెన్ జాకబ్సన్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఫార్మసీ, పారామెడికల్ కోర్సుల పాఠ్య ప్రణాళికలను ప్రపంచస్థాయికి అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా ఆస్ట్రేలియాలో అమలు చేస్తున్న కఠినమైన అక్రిడిటేషన్ వ్యవస్థల తరహాలో ఏపీలో కూడా కరికులం రూపకల్పన చేయాలని విజ్ఞప్తి చేశారు. శిక్షణలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), టెలిమెడిసిన్ వంటి ఆధునిక డిజిటల్ హెల్త్ టూల్స్‌ను అనుసంధానించాలని సూచించారు. ఏపీలోని వైద్య కళాశాలలు, స్కిల్ యూనివర్సిటీకి టాస్మానియా వర్సిటీకి ఉన్న ఫార్మా, హెల్త్‌కేర్ నెట్‌వర్క్‌ను పరిచయం చేసి, పరిశ్రమలతో భాగస్వామ్యాలు కుదిరేలా చూడాలని కోరారు.

అంతేకాకుండా, ఏపీలోని గిరిజన ప్రాంతాలు, టాస్మానియాలోని మారుమూల కమ్యూనిటీలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా వంటి అంశాలపై ఉమ్మడి పరిశోధనలు చేపట్టాలని లోకేశ్ ప్రతిపాదించారు. ఏపీలోని నర్సింగ్, ఫార్మసీ విద్యార్థులు, అధ్యాపకుల కోసం స్టూడెంట్, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఆస్ట్రేలియాలోని ఉద్యోగ అర్హతలకు అనుగుణంగా ఏపీ విద్యార్థులకు ప్రత్యేక స్కిల్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు అందించాలని, తద్వారా వారి ప్లేస్‌మెంట్ అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. ఈ ప్రతిపాదనలపై ప్రొఫెసర్ నటాలీ బ్రౌన్ సానుకూలంగా స్పందించారు. ప్రపంచంలోని టాప్ 2 శాతం యూనివర్సిటీలలో తమది ఒకటని, ఇప్పటికే తమ వర్సిటీలో 1,500 మందికి పైగా భారతీయ విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. ఐఐటీలతో కలిసి రెన్యువబుల్ ఎనర్జీ వంటి ప్రాజెక్టులపై పనిచేస్తున్నామని, కేరళ వంటి రాష్ట్రాలతో నర్సింగ్ విద్యకు సంబంధించి ఒప్పందాలు ఉన్నాయని గుర్తుచేశారు. లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలించి, ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ ఆరోగ్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు. దీనిపై స్పందించిన బిజల్ సెజ్ పాల్, తమ సంస్థ 190 దేశాల్లో 38 మిలియన్ల వినియోగదారులతో పనిచేస్తోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను తమ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# హైదరాబాద్‌లో సెక్స్ రాకెట్ గుట్టురట్టు...

**ప్రధాన నిర్వాహకుడితో పాటు ఏడుగురు విటులు, రిసెప్షనిస్ట్ అరెస్ట్**

**యువతులకు ఉద్యోగాల ఆశ చూపి వ్యభిచారం**

**నిందితుల నుంచి నగదు, 13 మొబైల్ ఫోన్లు స్వాధీనం**



హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో గుట్టుగా సాగుతున్న ఓ భారీ వ్యభిచార ముఠా గుట్టును పోలీసులు ఛేదించారు. నగరంలోని ఓ ప్రముఖ హోటల్‌ను కేంద్రంగా చేసుకుని సాగుతున్న ఈ దందాపై కమిషనర్ టాస్క్‌ఫోర్స్, బంజారాహిల్స్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి నిర్వాహకులతో పాటు విటులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా చెర నుంచి ఉజ్బెకిస్థాన్ యువతితో సహా ముగ్గురు మహిళలను రక్షించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఆర్-ఇన్ హోటల్‌లో వ్యభిచారం జరుగుతున్నట్లు పక్కా సమాచారం అందింది. దీంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, స్థానిక పోలీసులతో కలిసి హోటల్‌లోని 111, 112 నంబర్ గదులపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో ప్రధాన నిర్వాహకుడైన ఎండీ షరీఫ్‌ను అరెస్ట్ చేశారు. అతనితో పాటు ఏడుగురు విటులను, హోటల్ రిసెప్షనిస్ట్‌ను కూడా అదుపులోకి తీసుకున్నారు. విటులంతా కర్నూలుకు చెందినవారిగా పోలీసులు గుర్తించారు. ‘స్టైల్ మేకర్ సెలూన్’ యజమాని అయిన ఎండీ షరీఫ్, ఆర్థికంగా వెనుకబడిన, ఉద్యోగాలు లేని యువతులను లక్ష్యంగా చేసుకుని ఈ దందాను నడుపుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. వారికి పెద్ద మొత్తంలో జీతాలు, కమీషన్లు ఇస్తామని ఆశ చూపి వ్యభిచార కూపంలోకి దింపుతున్నాడని పోలీసులు వెల్లడించారు. నిందితుల నుంచి రూ. 5,950 నగదు, 13 మొబైల్ ఫోన్లు, 12 వాడని కండోమ్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

# అందరూ కలసికట్టుగా ప్రచారం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

సునీతా లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్రెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు. ఎమ్మెల్సీలు, కీలక నేతలు హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికపై కేసీఆర్ వారితో చర్చించారు. ప్రస్తుతం స్తుతం నియోజ నియోజకవర్గంలో నెలకొన్న పరి ణామాలు, చేరికలు, ప్రచార శైలి తదితర అంశాలు చర్చించారు. కొన్ని రోజులుగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు నియో జకవర్గంలో ప్రచారం నిర్వహిస్తున్నారు. నామినేషన్ల పరిశీలన పూర్తయిన నేపథ్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, కొత్తగా పార్టీలో చేరికలు, ప్రచార వ్యూహం తదితర అంశాలను కెసిఆర్ కు నేతలు వివరించారు.

ఈ సందర్భంగా కేసీఆర్ ఎన్నికల గడువు దగ్గరపడుతున్నందున ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నందున, ఆ ప్రభావం ఉప ఎన్నిక ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇకపై ప్రచారం, పోలింగ్ రోజు వ్యూహం, బూత్ మేనేజ్ మెంట్ వంటి అంశాలపై ముఖ్య నేతలకు కేసీఆర్ గా దిశానిర్దేశం చేశారు. ఇది ఇలా ఉంటే మాగంటి గోపీనాథ్ మరణంతో జరుగుతున్న ఉప ఎన్నిక లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థిగా ఆయన సతీమణి సునీత పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. గత కొద్దిరోజులుగా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు జూబ్లీహిల్స్ లో ప్రచారం చేస్తున్నారు.

# ఇద్దరు పిల్లల నిబంధన రద్దు

(మొదటి పేజీ తరువాయి)

కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. తాజాగా ఇవాళ జరిగిన కేబినెట్..పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు ఆమోదం తెలిపింది.

# కర్నూలు జిల్లాలో విద్యార్థుల వ్యాసరచన పోటీలు

## లైంగిక నేరాల నుండి మహిళలు పిల్లలు రక్షణ లో విద్యార్థుల పాత్ర

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 23)**
పోలీసు సంస్మరణ వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా “లైంగిక నేరాల నుండి మహిళలు మరియు పిల్లల రక్షణలో విద్యార్థుల పాత్ర” అనే అంశంపై వ్యాసరచన పోటీలు, అవగాహన సదస్సులు నిర్వహించారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీసులు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులతో చర్చలు జరిపి, పోలీసుల సేవలు, త్యాగాలపై వివరించారు.పోలీసులు అహర్నిశలు శ్రమిస్తూ ప్రజల భద్రత కోసంపనిచేస్తున్నారని, సంఘవిద్రోహ శక్తులతో పోరాడుతూ ప్రాణాలను త్యాగం చేస్తున్నారని అధికారులు గుర్తుచేశారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీయడం,



పోలీస్ శాఖపై అవగాహన పెంపొందించడం, మరియు పోలీసుల పట్ల గౌరవభావం కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.జిల్లాలోని వివిధ విద్యా సంస్థల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించారు. పోటీల్లో



మెరుగైన ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేయనున్నట్లు అధికారులు తెలిపారు. తదనంతరం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకుని, వారికి శ్రద్ధాంజలి ఘటించారు.

# సురక్ష యాప్ తో మద్యం నాణ్యత పర్యవేక్షణలో కొత్త దశ

## వైన్ షాపులు, బార్లలో క్యూఆర్ కోడ్‌లతో వినియోగదారుల అవగాహన పెంపు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 23)**
కర్నూలు జిల్లా పరిధిలోని అన్ని (134) వైన్ షాపులు, బార్లు మరియు లైసెన్స్ పొందిన లిక్కర్ విక్రయ కేంద్రాలలో మొత్తం రూ. 2 కోట్లు 32 లక్షల 30 వేల 335 విలువైన అమ్మకాలు జరగగా, 1,43,346 మద్యం బాటిల్స్ స్కాన్ చేయడం ద్వారా ఈ అమ్మకాలు నమోదయ్యాయి. ఈ సమగ్ర వ్యవస్థ ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా అమలులోకి తెచ్చినదిగా, ప్రభుత్వం ప్రతి షాపులో వినియోగదారుల సౌకర్యార్థం క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేయించింది. యాప్ ద్వారా మద్యం బాటిల్ నాణ్యత, మూలం మరియు అధికారిక డిపో వివరాలను తెలుసుకోవడానికి వినియోగదారులు వీలుగా ఈ సదుపాయం కల్పించబడింది.ప్రతి షాపు ముందు సచిత్ర పోస్టర్లు, వినియోగ విధాన సూచనలు, మరియు యాప్



క్యూఆర్ కోడ్ లను స్పష్టంగా ప్రదర్శించడం జరిగింది. వినియోగదారులు ప్లే స్టోర్ నుండి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ను డౌన్లోడ్ చేసి, బాటిల్ పై గల క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా మద్యం నాణ్యతను స్వయంగా నిర్ధారించుకునే సౌకర్యం పొందుతున్నారు.ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్





అధికారి ఎం. సుధీర్ బాబు, సహాయ సూపరింటెండెంట్ ఆర్. రామకృష్ణారెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, ఎస్సై దుర్గా నవీన్ బాబు మరియు శాఖ సిబ్బంది పాల్గొన్నారు. వినియోగదారులు ఉత్సాహంగా యాప్‌ను ఉపయోగించి తాము కొనుగోలు చేసిన మద్యం ప్రభుత్వ డిపో ద్వారా సరఫరా చేయబడినదని నిర్ధారించుకుని సంతోషం వ్యక్తం చేశారు.

# సచివాలయాలపై ఆకస్మిక తనిఖీ

## ప్రజలకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం -మేనేజర్ యన్. చిన్నరాముడు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 23)**
నగరంలోని కల్లూరు ప్రాంతంలోని 84, 85వ వార్డు సచివాలయాలను గురువారం నగరపాలక సంస్థ మేనేజర్ యన్. చిన్నరాముడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రజలకు సకాలంలో మెరుగైన సేవలు అందుతున్నాయా లేదా అనే అంశాలపై ఆయన ఆరా తీశారు. మేనేజర్ ముందుగా సచివాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, సమయపాలన, విధులపట్ల సిబ్బంది తీరును పరిశీలించారు. అనంతరం మూవ్‌మెంట్ రిజిస్టర్, ఫిర్యాదు రికార్డులు, పీజీఆర్‌యస్ అర్జీలు వంటి వివరాలను పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసినప్పటికీ, మరింత పారదర్శకత, సమయపాలన అవసరమని సూచించారు.
సచివాలయాలకు అందిన ఫిర్యాదులు నిర్ణీత గడువులో పరిష్కారమవుతున్నాయా, పెండింగ్‌లో ఉన్నవి ఎన్ని అనే అంశాలపై ఆయన ప్రత్యేకంగా ఆరా తీశారు. సంక్షేమ పథకాల అమలు, జనన%-%మరణ సేవలు, ఇంటి పన్నులు వంటి సేవల్లో జాప్యం చోటుచేసుకున్న చోట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మేనేజర్ యన్. చిన్నరాముడు మాట్లాడుతూ “సచివాలయాలు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో



ఉండి, ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించాలి. అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచితే కఠిన చర్యలు తప్పవు,”అని హెచ్చరించారు. సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా పని చేస్తేనే ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందుతాయని ఆయన పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం.

**గుత్తి అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహం నందు గురువారం శ్రీ సూర్యవంశ వడియ రాజుల వడ్డెర్ల సంఘం మరియు ఓసీసీఐ ఆధ్వర్యంలో ఏపీ సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.శ్రీ సూర్యవంశ వడియా రాజుల సంఘం అధ్యక్షులు చిరంజీవి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓసిసిఐ అధ్యక్షురాలు దేరంగుల లక్ష్మీదేవమ్మ, ఓసిసిఐ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల మారుతి ప్రసాద్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వడ్డెర్లకు మరియు వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజ్ లలో 15% రిజర్వేషన్ కల్పిస్తూ జీవో జారీ చేయడంతో ఈ సంబరాలు చేస్తున్నామన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం అమలు చేసిందని వారి సందర్భంగా తెలియజేశారు. వడ్డెర్లకు మైనింగ్ లీజ్ ఇవ్వడంతో వడ్డెర సంఘం వర్గాలలో హర్షం వ్యక్తం చేస్తూ ఈ సంబరాలు చేస్తున్నామన్నారు. తమకు ఆర్థికంగా ప్రయోజనం చేకూరుతుందని వారు ఆనందం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో వడ్డెరలను ఎస్సీ జాబితాలో చేర్చాలని అలాగే వడ్డెరలను ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం అవకాశం కల్పించిందని రాబోయే రోజుల్లో వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజ్ లలో 15% రిజర్వేషను 30% గా రిజర్వేషన్ పెంచుతూ వడ్డెర్ల



అభివృద్ధికి కృషి చేయాలని వారు విన్నవించుకున్నారు కూటమి ప్రభుత్వానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,నారా లోకేష్ , సహకరించిన గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం జై చంద్రబాబు జై జై చంద్రబాబు అంటూ నినాదాలు చేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ సూర్యవంశ వడియ రాజుల వడ్డెర్ల సంఘం అధ్యక్షులు పీట్ల చిరంజీవి,తిరుపతయ్య,గౌరవ అధ్యక్షులు హనుమంతు,సెక్రటరీ చంద్ర, ఓసిసిఐ స్టేట్ ప్రెసిడెంట్ దేరంగుల లక్ష్మీదేవమ్మ,ఓసిసిఐ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల మారుతి ప్రసాద్,వడ్డెర సోదరులు,బంధువులు, ఓసిసిఐ జీవితకాలపు సభ్యులు వరదరాజులు, వడ్డే వీరాంజి,మునేష్,రంగస్వామి, పోతులూరు,నాగరాజు,మల్లికార్జున,సాయి,అంకన్న,వెంకటేశు,వడ్డెర సోదరులు పాల్గొన్నారు.

# కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడానికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 23)**కర్నూలును స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి మున్సిపల్ కమిషనర్ ను యాక్షన్ ప్లాన్ రూపొందించమని ఆదేశించారు.గురువారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో కలెక్టర్ డా. సిరి, స్మార్ట్ సిటీ అభివృద్ధికి సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దే ప్రధాన పనులు, వాటి క్రమవిధానం, ప్రాధాన్యతలపై చర్చించారు.కలెక్టర్ సూచించిన ముఖ్య అంశాలు:రోడ్ల అభివృద్ధిఅండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టమ్‌నీటి సరఫరా వ్యవస్థ పునరుద్ధరణపార్కుల అభివృద్ధిఇతర సిటీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులుఅయితే, అభివృద్ధి పనుల కోసం కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు ఇతర నిధులను సమర్థవంతంగా వినియోగించే విధానాలును కూడా యాక్షన్ ప్లాన్‌లో పొందుపరచాలని కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ, ఆర్ అండ్ బి ఇంజినీర్ ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, నగర పాలక సంస్థ ఇంచార్జ్ ఎస్ ఈ శేష సాయి, నేషనల్ హైవే అధికారులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీశైలంహుండీల లెక్కింపు

**శ్రీశైల మండలం,అక్టోబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**
(23.10.2025)న జరిగిన హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి మొత్తం రూ 4,08,69,958/- నగదు రాబడిగా లభించింది.
ఇందులో హుండీల ద్వారా రూ. 3,97,30,582,/- లు మరియు అన్నప్రసాద వితరణ హుండీల ద్వారా రూ. 11,39,376 /-లు మొత్తం వెరసి రూ 4,08,69,958/- లు లభించాయి. కాగా ఆలయ హుండీల రాబడిని భక్తులు గత 35 రోజులలో (18.09.2025 నుండి 22.10.2025 వరకు) సమర్పించడం జరిగింది. అలాగే అన్నప్రసాద వితరణ హుండీల రాబడిని భక్తులు ( 27.06.2025 నుండి 22.10.2025 వరకు ) సమర్పించడం జరిగింది. అలాగే ఈ హుండీలో 639 గ్రాముల 500 మిల్లీగ్రాముల బంగారు, 3 కేజీల 480 గ్రాముల వెండి లభించాయి. అదేవిధంగా 363 యుఎస్ఏ డాలర్లు, 30 యు.ఏ.ఈ దిర్హామ్స్ , 1 కువైట్ దినార్, 5 సౌదిరియాల్స్ , 1 - కత్తార్ రియాల్స్, 62- సింగపూర్ డాలర్లు, 40 - కెనడియన్ డాలర్లు , 20 ఇంగ్లాడ్ పౌండ్స్ 27 మలేషియా రింగిట్స్ , 200 ఓమన్ బైసా, 6,20,000 కొరియా ఓన్స్ మొదలైన విదేశీ కరెన్సీ కూడా ఈ హుండీల లెక్కింపులో లభించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, పలు విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు తదితరులు పాల్గొన్నారు.



# ఐవీ ఆర్ఎస్ కాల్స్ మేరకు ఇంటింటి చెత్త సేకరణ



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)**గురువారం నాడు,ఐవీ ఆర్ఎస్ కాల్స్ మేరకు ఇంటింటి చెత్త సేకరణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించు నిమిత్తము మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ జీవీ రమణయ్య పూడిచెర్ల గ్రామపంచాయతీని సందర్శించడం జరిగినది. ఇంటింటి చెత్త సేకరణ కై గ్రామపంచాయతీ వారు ఏర్పాటుచేసిన ట్రై సైకిల్ ద్వారా ఎన్ని రోజులకు తీసుకెళుతున్నారు, మీ ప్రాంతానికి వచ్చుచున్నదా? లేదా అని విచారించడం జరిగినది తదుపరి ప్రజలందరూ తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా పారిశుధ్య సిబ్బందికి అందజేయవలెనని అవగాహన కల్పించడం జరిగినది తదుపరి గ్రామ సచివాలయం సందర్శించి ప్రభుత్వము సచివాలయ సిబ్బంది ద్వారా చేపట్టవలసిన ఆయా సర్వేలలో పుడిచర్ల సచివాలయం పురోగతి పై విచారించి నిర్ణీత వేళలో పూర్తవులాగున చర్యలు తీసుకుని వలెనని సిబ్బంది కి సూచించడం జరిగింది.

# గత వైసీపీ ప్రభుత్వంలో నకిలీ మద్యం బాటిళ్లు తయారు చేసింది వైసీపీ కదా ఇప్పుడు టిడిపి పై దాన్ని రుద్దడం సరికాదు




**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్)**
గురువారం నాడు,కల్లూరు అర్బన్ నంద్యాల చెక్ పోస్ట్ దివ్య వైన్ షాప్ వద్ద నిర్వహించిన కల్తీ మద్యం నివారణ కొరకు ప్రజా భద్రత ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న పాణ్యం నియోజకవర్గం యువ నాయకులు గౌరు జనార్దన్ రెడ్డి ఈ సందర్భంగా గౌరు జనార్దన్ రెడ్డి వాణిజ్య విభాగ పాణ్యం అధ్యక్షులు బాపనపల్లి నాగిరెడ్డి మద్యం నాణ్యతను యాప్ ద్వారా స్కాన్ చేసి ప్రజలకు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వ హయంలో నకిలీ మద్యం విచ్చలవిడిగా అమ్ముకున్నారని,ప్రతిఒక్కరిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఇది ఎంత వైసిపి పార్టీ వాళ్లు ప్రభుత్వంపై ఆరోపణలు తగదు చేయడం తగదు ఇది ప్రజల కూడగా ఎవరు నమ్మడం లేదు

# ప్రభుత్వ పథకాల సమర్ధ అమలుకు స్పెషల్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 23)**
జిల్లాలో ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యం, విద్య, సంక్షేమ వసతి నిలయాలు, మహిళా సంక్షేమం, శానిటేషన్ వంటి విభాగాల పనితీరును నిరంతరంగా పర్యవేక్షించేందుకు ప్రత్యేక కంట్రోల్ (ఫిర్యాదుల విభాగం) రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి తెలిపారు.
గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన కలెక్టర్, సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు ఈ ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. ఇందుకు అవసరమైన సిబ్బందిని నియమించాం,” అని పేర్కొన్నారు.సీఈఓ సెట్కూరు డా. కె. వేణుగోపాల్‌ను నోడల్ అధికారిగా నియమించినట్లు తెలిపిన ఆమె, కంట్రోల్ రూమ్ సిబ్బందికి శుక్రవారం మధ్యాహ్నం, శనివారం శిక్షణ ఇవ్వనున్నామని అన్నారు. ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండే ఈ సిబ్బంది అంకిత భావంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# రోడ్డు ప్రమాద బాధితుడికి 50 వేలు ఆర్థిక సాయం

## ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు




ఎమ్మెల్యే అమిలినేని జుంజప్ప స్వామి జాతరకు ఆహ్వానిస్తున్న గ్రామస్తులు




పడిపోయిన ఇంటికి రేకులు వేయిస్తామని బాధిత కుటుంబానికి హామీ ఇస్తున్న ఎమ్మెల్యే అమిలినేని



రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం గా రూ.50 వేలు అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని

**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తికి చికిత్స కోసం తక్షణ సాయంగా రూ.50 వేలు ఎమ్మెల్యే అమిలినేని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియ జేశారు.వివరాలలోకి వెళితే... అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం చాపిరి గ్రామానికి చెందిన రమేష్ నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. సదరు వ్యక్తిని మెరుగైన వైద్యం కోసం ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు.ఈ విషయాన్ని నాయకుల ద్వారా తెలుసుకుని గురువారం బాధిత కుటుంబ సభ్యులకు తన సొంత డబ్బును రూ. 50 వేలు ఆర్థిక సాయంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు అందజేశారు.జరిగిన సంఘటన వివరాలను బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి వైద్యులను మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే అమిలినేని కోరారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సురేంద్ర బాబు హామీ ఇచ్చారు.

### జుంజప్ప స్వామి జాతరకు ఆహ్వానం

కళ్యాణదుర్గం మండలం కొత్తూరు గ్రామంలో వెలసిన జుంజప్ప స్వామి జాతర ఈ నెల 27 న నిర్వహించనున్నారు. కుటుంబ సమేతంగా జాతరకు వచ్చి స్వామివారిని దర్శించుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుని టీడీపీ నాయకులు, గ్రామస్థులు ఆహ్వానించారు.అలాగే జాతర సందర్భంగా మోరెపల్లి గ్రామంలో అదే రోజు సాయంత్రం "ఆణిముత్యాలు" అనే పౌరాణిక నాటక ప్రదర్శనకు వచ్చి తిలకించాలని కోరారు. అనంతరం గ్రామంలో వర్షానికి కూలిన ఇంటిని ఎమ్మెల్యే అమిలినేని పరిశీలించారు. కూలిపోయిన ఇంటిని చూసి చలించి పోయారు. ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న కుటుంబానికి ఎమ్మెల్యే అండగా నిలిచారు. పడిపోయిన ఇంటికి రేకులు వేయించి ఇబ్బంది లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

## ఆగిపోయిన అరియర్స్ త్వరితగతిన మంజూరు చేయాలి - ఏపీవిడబ్ల్యూఎస్ఈ జేఏసీ నాయకులు



**అనంతపురం సచివాలయం, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** గ్రామ వార్డు సచివాల ఉద్యోగుల ప్రధాన సమస్యలను పరిష్కారించాలంటూ నగరంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వగృహంలో ఏపీవిడబ్ల్యూఎస్ఈ జేఏసీ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. అందులో భాగంగానే గురువారం మూడు నొషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరు చేయాలని మంత్రి పయ్యావులను కోరారు. అనంతరం ఆరు సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీం(ఏ ఏ ఎస్) ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని తెలియజేశారు. అంతేగాక ఆగిపోయిన 9 నెలల అరియర్స్ ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి సీనియార్టీ లిస్టు విడుదల చేసి ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు. అనంతరం వార్డు సంక్షేమ అభివృద్ధి కార్యదర్శులకు మెరుగైన పదోన్నతులు ఎక్కువ మందికి కల్పించాలని అదేవిధంగా 2019లో మాతో పాటు రిక్రూట్ అయిన అగ్రికల్చర్ అసిస్టెంట్ , హార్టికల్చర్ అసిస్టెంట్, ఏఎన్ఎం లకు ఇప్పటికే పదోన్నతులు పొందాలని తెలియజేశారు. మెరుగైన పే స్కేల్ రూ.34580 , రూ. 32670 తీసుకుంటున్నారు. కాబట్టి ఆ స్కేల్ కు తగ్గకుండా పదోన్నతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వార్డు సచివాలయ ఉద్యోగుల పదోన్నతులకు ఆటంకంగా ఉన్న జీవో నెంబర్ 523 ను సవరించాలని కోరారు. అయితే వార్డు సంక్షేమ అభివృద్ధి, వార్డు పరిపాలన, వార్డు డేటా ప్రాసెసింగ్ , వార్డ్ పారిశుధ్య పర్యావరణ, వార్డ్ మౌలిక సదుపాయాల,వార్డ్ ప్లానింగ్ తదితర కార్యదర్శిలకు సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ కు తగ్గకుండా పదోన్నతులు ఇవ్వాలని కోరారు.గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న విద్య, సంక్షేమ సహాయకులకు, డిజిటల్ అసిస్టెంట్లకు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, సర్వేర్లకు, వీఆర్వోలకు, మహిళ పోలీసులకు కూడా సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ తగ్గకుండా వారి శాఖలో పదోన్నతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయాల పై మంత్రి స్పందిస్తూ సహచర మంత్రివర్గ ఉప సంఘం గ్రూపులో చర్చించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల తరపున మంత్రి పయ్యావులకు కృతజ్ఞతలు తెలియజేశారు. జేఏసీ నాయకులు డి. సుధాకర్, వి లక్ష్మినారాయణ వరప్రసాద్ మల్లికార్జున సీరాల చంద్ర, చిన్నారుప్ప శివశంకర్ రామకృష్ణ కిషోర, విమల నారాయణ స్వామి, నాగరాజు, కృష్ణమూర్తి, అట్టె మల్లికార్జున, కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఇష్టపడి చదువుతూనే ఉత్తమ ఫలితాలు





**గుత్తి అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్ )** అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల నందు శ్రీ సాయి క్యాంపస్ సీఈవో ఏ శ్రీరాములు ఆధ్వర్యంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ రంగస్వామి రెడ్డి అధ్యక్షతన సీనియర్ విద్యార్థులు నూతనంగా కళాశాల నందు చేరినటువంటి విద్యార్థులకు స్వాగత సభ ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు, ప్రజా వైద్యశాల నిర్వాకులు బి ఇస్మాయిల్, పి ఆర్ ఆర్ ఎం బి ఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్న కుమార్ హాజరు కావడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల సీఈవో మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆశయంతో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గుత్తి పట్టణం నందు కళాశాల ను స్థాపించడం జరిగినదని చాలామంది విద్యార్థులు ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దినటువంటి ఈ కళాశాల నందు బాగా చదివి కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునివ్వడం జరిగినది. ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి బి ఇస్మాయిల్ విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్ పెంపొందించుకోవాలని ఎటువంటి సమస్య వచ్చినా ధైర్యంగా నిలబడి ఎదుర్కోవాలని చదువుని కష్టపడకుండా ఇష్టపడి చదవాలని మంచి నడవడికతో జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపునివ్వడం జరిగినది. అనంతరం పిఆర్ఆర్ ఎంబీఏ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కలిసిమెలిసి చదువుతోపాటు క్రీడారంగంలో కూడా రాణించాలని క్రీడలతో కూడా మంచి భవిష్యత్తు ఉంటుందని పిలుపునివ్వడం జరిగినది. అనంతరం ముఖ్యఅతిథికి సన్మాన కార్యక్రమం చేయడం జరిగినది. మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం వరకు ఆటపాటలతో సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలకడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు కళాశాల అధ్యాపక బృందం అధ్యాపకేత్ర బృందం పాల్గొనడం జరిగినది.

# కర్నూలు హాస్టల్స్‌లో ఆకస్మిక తనిఖీ

## : విద్యార్థుల సౌకర్యాలు, ఆహారం, పరిశుభ్రత పరిశీలన





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 23)** జిల్లా న్యాయ సేవాధికార కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి , జిల్లా న్యాయ సేవాధికార చైర్మన్ మరియు జిల్లా జడ్జి జి. కబర్థి సూచనల మేరకు కర్నూలు కలెక్టర్ ఆఫీస్ పరిధిలోని ప్రభుత్వ బి.సి., ఎస్.సి, ఆనంద నిలయం హాస్టల్స్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.హాస్టల్స్‌లోని సౌకర్యాలు, ఆహారం నాణ్యత, పరిశుభ్రతను సమగ్రంగా పరిశీలించిన కార్యదర్శి, పిల్లల రక్షణ కోసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తాగే నీరు పరిశుభ్రంగా ఉండాలని, సీజనల్ వ్యాధుల నివారణ కోసం మెడికల్ కిట్ అందుబాటులో ఉంచాలని సూచించారు. విద్యార్థులతో ఇంటరాక్ట్ చేసి స్నాక్స్ ను సమీక్షించారు. అలాగే, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో హాస్టల్స్‌కు సప్లై చేసిన టీవీల సక్రమ వినియోగాన్ని కూడా పరిశీలించారు. అవసరమైతే లోపాలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళుతామని తెలిపారు. విద్యార్థులు ఉచిత న్యాయ సహాయం పొందడానికి లీగల్ సర్వీసెస్ హెల్ప్‌లైన్ %-% 15100 ను ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, హాస్టల్ వార్డెన్స్ సులోచన, శైలజ, రజని పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమంలో కోటి సంతకాల సేకరణ

**మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా...**

**రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ర్యాలీ...**

**సంబంధిత అధికారులకు వినతిపత్రాల సమర్పణ**



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 23,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మాజీ ఎమ్మెల్యే కె చెన్నకేశవ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపి ప్రజా ఉద్యమం పోస్టర్" ఆవిష్కరణ%శీ% చేసినా "వైసీపీ రాష్ట్ర కార్యదర్శి,ఎమ్మిగనూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" "ఎమ్మిగనూరు నియోజకవర్గ యువనాయకులు ఎర్రకోట రాజీవ్ రెడ్డి"ఈకార్యక్రమంలో ఎంపీపీలు,వైస్ ఎంపీపీలు,జెడ్పిటిసిలు ,ఎంపీటీసీలు,సర్పంచ్ లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించిన టి.సి.వరుణ్




**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** నగరంలోని మున్నా నగర్ లో నివాసమున్న శంకరయ్య సతీమణి అనురాధ ఈనెల 14న మరణించారు. రాయలసీమ బలిజ మహా సంఘం జిల్లా అధ్యక్షులు శంకరయ్య స్వగృహానికి జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టీ.సీ.వరుణ్ వెళ్లారు. గురువారం మధ్యాహ్నం 1.30 గంటలకు మున్నా నగర్ లోని ఆ కుటుంబాన్ని టిసి వరుణ్ కలిసి పరామర్శించారు. అహుడ చైర్మన్ టి.సి.వరుణ్ ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తొండపునాటి శంకరయ్య కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా కార్యదర్శి ఇండ్ల కిరణ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు అవుకు విజయకుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్యదర్శిలు లాల్ స్వామి, శ్రీ వల్లంశెట్టి వెంకట రమణ, దేవ రాయల్ విజయ్ తదితరులు పాల్గొన్నారు

# మైనర్ బాలికల పై జరిగే అఘాత్యాలను అరికట్టండి

## -యం.యం.డి.ఇమామ్



**అనంతపురం క్రైమ్, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** మైనర్ బాలికలపై జరుగుతున్న అఘాయితలను అరికట్టాలని ప్రభుత్వ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అందులో భాగంగానే గురువారం అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న మిషన్ వాత్సల్య కార్యాలయం నందు జిల్లా కో ఆర్డినేటర్ బి.యన్.శ్రీదేవిని ప్రభుత్వ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యం.యం.డి.ఇమామ్, నేరమెట్ల ఎల్లన్న, ఎస్సీ, ఎస్టీ ఫోరమ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఆమెతో మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలోని ఓ గ్రామంలో మైనర్ బాలిపై జరిగిన అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆ బాలికకు ఏ మేరకు వైద్యం అందిస్తున్నారో ఆమె పరిస్థితి పై ఆరా తీశారు. అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన ఆ బాలికను మెరుగైన వైద్యం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా కో ఆర్డినేటరును కోరారు. ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకూ జిల్లా విజిలెన్స్అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు అండగా నిలుస్తామని తెలిపారు. అదేవిధంగా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కూటమి ప్రభుత్వం ద్వారా గురుకుల పాఠశాలలు, కళాశాలలో బాలికల పట్ల పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# జీడిపల్లి రిజర్వాయర్ నుండి చెరువులకు నీరందించాలి

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం ఉరవకొండ, అక్టోబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):** బెలుగుప్ప, శీర్పి చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి నీరందించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశించారు. గురువారం ఉరవకొండ నియోజకవర్గం బెలుగుప్ప మండలం శీర్పి చెరువు మరియు బెలుగుప్ప చెరువులకు జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9,10 ద్వారా చెరువులకు నీరు వెళ్లే కాలువను శీర్పి గ్రామం వద్ద అధికారులతో కలిసి మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ జీడిపల్లి రిజర్వాయర్ నుండి పంపింగ్ స్టేషన్ 9,10 ద్వారా బెలుగుప్ప, శీర్పి చెరువులకు నీరందించాలని, తమ ప్రభుత్వం అన్ని చెరువులకు నీరందించేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ గుంతకల్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసనాయక్, డిఈ వెంకటరమణ, ఏఈఈ ఏ.సుదర్శన్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ ని కలిసిన దగ్గుపాటి మణిహాస్

**మెల్‌బోర్న్ యూనివర్సిటీకి వెళ్లిన నారా లోకేష్**

**విద్యా, యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకున్న లోకేష్**



**అనంతపురం రామ్ నగర్, అక్టోబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):** ఆస్ట్రేలియాలో పర్యటిస్తున్న ఏపీ ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తనయుడు దగ్గుపాటి మణిహాస్ కలిశారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్ లోని యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్ లో మణిహాస్ కెమికల్ ఇంజనీర్ గా మొదటి సంవత్సరం చదువుతున్నారు. మంత్రి లోకేష్ తన పర్యటనలో భాగంగా మెల్‌బోర్న్ యూనివర్సిటీ కి వెళ్లారు. ఈ నేపథ్యంలో ఆయనకు దగ్గుపాటి మణిహాస్ ఘన స్వాగతం పలికారు. ఎలా చదువుతున్నావ్... ఎలా ఉన్నావ్ అంటూ మణిహాస్ ను నారా లోకేష్ ఆప్యాయంగా పలుకరించారు. ఇక్కడ వాతావరణంకి అలవాటు పడ్డావా...చదువు ఎలా సాగుతోందంటూ ఆరా తీశారు. బాగా చదివి మన రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా నారా లోకేష్ మణిహాస్ కు సూచించారు. ఆ తర్వాత మెల్‌బోర్న్ యూనివర్సిటీ వీసీ మైఖేల్ వెస్లీ, సీనియర్ అధ్యాపకులతో లోకేష్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో నైపుణ్య అభివృద్ధి, ఆవిష్కరణలకు కొత్త మార్గాలను సృష్టించడానికి ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఎల్ఓటి, క్వాంటం రీసెర్చ్‌ల గురించి చర్చించారు. ఈ సందర్భంగా మణిహాస్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ను ఆస్ట్రేలియాలో కలవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఆయన రాష్ట్ర అభివృద్ధి కోసం పడుతున్న తపన గురించి ఇక్కడ తెలుగు వారే కాకుండా ఆస్ట్రేలియాలో ప్రముఖులు కూడా చర్చించుకుంటున్నారని మణిహాస్ పేర్కొన్నారు.

# తెలుగోడి సత్తాని పాన్ ఇండియాకు చూపించిన రికార్డుల బాహుబలి డార్లింగ్ ప్రభాస్ కు జన్మదిన శుభాకాంక్షలు!

## - ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబరు 23 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 31వ డివిజన్ గవర్నమెంట్ ప్రెస్ సెంటర్‌లో యంగ్ రెబెల్ స్టార్ ప్రభాస్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ వేడుకలు సిటీ వైడ్ ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు దెందుకూరి మురళీ కృష్ణరాజు ఆధ్వర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విచ్చేసి, కేక్ కట్ చేసి, పేదవారికి చీరలు, స్కూల్ పిల్లలకు పుస్తకాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ "ప్రభాస్ పుట్టినరోజు వేడుకలు తెలుగు రాష్ట్రాలకే పరిమితం కావులే దేశవ్యాప్తంగా, విదేశాల్లోనూ ఘనంగా జరుపుకుంటున్నారు. ఇది ఆయన సంపాదించుకున్న పాన్ ఇండియా, పాన్ వరల్డ్ క్రేజ్కు నిదర్శనం. 'బాహుబలి' సినిమాతో తెలుగు సినిమా ఖ్యాతిని ప్రపంచ స్థాయికి చేర్చిన హీరో ప్రభాస్. ఆయన సినిమా వస్తుందంటే అది ఏ భాషలో అయినా, ఏ దేశంలో అయినా భారీ ఓపెనింగ్స్ రాబడుతుంది. యూఎస్, యూకే, జపాన్ వంటి దేశాల్లో ప్రత్యేక ఫాలోయింగ్ ఉన్నారు. ప్రస్తుతం ఆయన చేస్తున్న 'సలార్ 2', 'కల్కి 2', సందీప్ వంగాతో 'స్పిరిట్', హను రాఘవపూడితో పై యాక్షన్ థ్రిల్లర్ వంటి భారీ ప్రాజెక్టులు, అలాగే మారుతి దర్శకత్వంలోని 'ది రాజా సాబ్' వంటి రొమాంటిక్ కామెడీ సినిమాలు ఆయన ఇమేజ్‌ను కొత్తస్థాయికి తీసుకెళ్తున్నాయి. ప్రభాస్ ఖ్యాతి ఆయనకే కాకుండా దేశానికే గౌరవాన్ని తెస్తుంది." కార్యక్రమం లో టీడీపి రాష్ట్ర కార్యదర్శి నవనీతం సాంబశివరావు, ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ %ఇ% అదర్ కన్స్ట్రక్షన్ బోర్డు చైర్మన్ గొట్టు ముక్కల రఘురామరాజు, నున్న నాగేశ్వరరావు, కనకరావు, గుర్రం సుబ్బారావు, బాలకోటయ్య, చంటి, అబ్బులు, ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ యువత పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన ఎనిమిది మంది ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో వైద్యం పొందిన సందర్భంలో, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తులను పరిశీలించిన ప్రభుత్వం, బాధితుల వైద్య ఖర్చుల కోసం ?3,03,593 మొత్తాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు చేసింది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఈరోజు షేర్ మహమ్మద్ పేట గ్రామంలో బాధిత కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామ నాయకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలులో వివాహ రిసెప్షన్ కు హాజరైన జనసేన యువ నాయకుడు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్




**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)** పెనుగంచిప్రోలు GSR ఫంక్షన్ హాల్‌లో, అనిగండ్లపాడు గ్రామానికి చెందిన కొమ్ముకూరి ఆదినారాయణ కుమారుని వివాహం సందర్భంగా ఏర్పాటు చేసిన రిసెప్షన్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ పాల్గొని, నూతన వధూవరులకు హృదయపూర్వక ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా స్థానిక జనసేన కార్యకర్తలు, స్నేహితులు, బంధువులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# కంచికచర్ల పట్టణంలో ఇసుక మాఫియాలు మరింత రెచ్చిపోతున్నాయి.



**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)** నిబంధనలను ఉల్లంఘిస్తూ అధిక లోడుతో ఇసుక లారీలు రవాణా అవుతున్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.నిబంధనల ప్రకారం లారీ ఒక్క దానిలో 20 టన్నులకన్నా ఎక్కువ ఇసుక రవాణా చేయకూడదు. కానీ స్థానికుల మాట ప్రకారం 45 టన్నులకు పైగా ఇసుక లారీలు తరలి స్తున్నట్లు తెలుస్తోంది.అదే కాదు ఎ ఈ లారీలు టార్పాలిన్ కవర్ లేకుండా పట్టణంలోని రహదారుల మీదుగా సునాయాసంగా ప్రయాణిస్తున్నాయి. దీంతో రోడ్లు ప్రమాదాల ప్రమాదం తుంపన్న ఆందోళన వ్యక్తమవు తోంది. స్థానికులు ప్రశ్నిస్తున్నారు ఎ ఇంత భారీగా నిబంధనలు ఉల్లంఘనలు జరుగుతుంటే సంబంధిత %RTO% అధికారులు ఏం చేస్తున్నారు?ఇసుక మాఫియాలు సునాయాసంగా రవాణా కొనసాగిస్తుంటే, అధికారులు ఎందుకు కళ్ళుమూసి చూస్తున్నారు?జరగరానిది ఏదైనా జరిగితే ఎ ప్రజల ప్రాణ నష్టం లేదా ప్రమాదం జరిగినప్పుడు ఎ దానికి బాధ్యత ఎవరిది? అన్న ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశమైంది.ఇసుక మాఫియాల దందాపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గురుకులాల్లో ప్రకృతి సాగు... పోషకాలతో ఆరోగ్యం బాగు





**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ, అక్టోబర్ 23 (రిపబ్లిక్ న్యూస్)** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ వినూత్న ఆలోచనతో జిల్లాలోని గురుకులాల్లో ప్రకృతి సాగు ప్రారంభమైంది. గురువారం ఏ.కొండూరు మండలంలోని వర్గంటింపిన కలెక్టర్, కృష్ణారావు పాలెంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకులం, రామన్నపాలెం ప్రకృతి వ్యవసాయ పొలాలు, ఏ.కొండూరు ధాన్యం సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. జిల్లాలోని 12 గురుకులాల్లో ఏడు ప్రకృతి సాగుకు అనుకూల మని గుర్తించి, ఇప్పటివరకు నాలుగు గురుకులాల్లో ప్రకృతి సాగు ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. దుంప జాతులు, తీగ జాతులు, ఆకుకూరలు సహా 22 రకాల కూరగాయలను రసాయన రహితంగా పెంచుతు న్నామన్నారు. తెగుళ్ల నివారణ కు ద్రవ జీవామృతం, ఘన జీవా మృతం వాడుతున్నామన్నారు. గురుకుల విద్యార్థులకు పోషక విలువలతో కూడిన ఆహారం లభించడమే కాకుండా, పంట ద్వారా ఆదాయం కూడా ఆర్జించేలా వెజిటబుల్ ఏటీఎం విధానాన్ని అమలు చేస్తున్నా మన్నారు. ప్రతి నెల ఒక్కో పంట తో ఆదాయం వచ్చేలా పాలకూర, తోటకూర, బెండ, క్యారెట్ తదితర పంటలను పండిస్తున్నట్లు వివరించారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఐరన్ అధికంగా ఉండే మునగ, బొప్పాయి పంటలను కూడా సాగు చేస్తున్నామన్నారు. రామన్నపాలెంలో 30 రకాల పప్పుధాన్యాలు, తృణధాన్యాలు, సుగంధ ద్రవ్యాలు పండిస్తున్న రైతు కే. ప్రశాంత్ పొలాన్ని సందర్శించి, ఆయన పద్ధతులను పరిశీలించారు.

ఏ.కొండూరులోని రైస్ మిల్లు, ధాన్యం సేకరణ కేంద్రాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం సేకరణ షెడ్యూల్‌ను రైతులు వాట్సాప్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. 7337559375 నంబరుకు తమ ఆధార్ నంబర్ పంపితే, సేకరణ తేదీ, శాంపిల్ టెస్టింగ్ సమాచారాన్ని వాట్సాప్‌లో పొందవచ్చని చెప్పారు. వాట్సాప్ లేని రైతులు వ్యవసాయ సహాయకుల ద్వారా సమాచారం పొందవచ్చన్నారు. అదేవిధంగా 1967 టోల్ ఫ్రీ నంబర్ లేదా జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 7702003571 ద్వారా కూడా సమాచారం తెలుసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కే. మాధురి, ప్రాజెక్ట్ మేనేజర్ వై. శంకర్ నాయక్, తహసీల్దార్ కె. లక్ష్మి, డీఎంఎం నాగేశ్వరమ్మ పాల్గొన్నారు.

# నందిగామ గాంధీ సెంటర్ వద్ద రోడ్లపై వర్షపు నీరు నిల్వసమస్య




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ గాంధీ సెంటర్ మరియు నందిగామలోని పరిసర ప్రాంతాల్లో వార్డుల్లో అకాల వర్షాల కారణంగా రోడ్లపై నీరు నిల్వవుతోంది. రోడ్లు సమతుల్యంగా లేకపోవడం వల్ల చిన్న చిన్న గుంతల్లో వర్షపు నీరు నిలిచిపోయి, బయటకు వెళ్లే మార్గం లేకుండా ఉంది. ఈ కారణంగా వాహనదారులు, పాదచారులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు.



అదేవిధంగా, నిలిచిపోయిన నీటి కారణంగా దోమల పెరుగుదలతోపాటు ఆరోగ్య సమస్యలు, వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, రోడ్లపై నిలిచిపోయిన నీరు తొలగించే చర్యలు తీసుకోవాలని, గుంతలను పూడ్చి నీరు సులభంగా వెళ్లిపోయే విధంగా డ్రైనేజ్ సౌకర్యాలు కల్పించాలని నందిగామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# ప్రజల ఆరోగ్యం, నాణ్యమైన మద్యం సరఫరా - ప్రభుత్వ లక్ష్యం

## ప్రతి వినియోగదారుడు మద్యం బాటిల్‌పై క్యూ ఆర్ కోడ్‌ను ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా తప్పనిసరిగా పరిశీలించాలి -బొండా ఉమా




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)** విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొండా ఉమామహేశ్వర రావు గురువారం సెంట్రల్ నియోజకవర్గం లోని 59వ డివిజన్ సింగ్‌నగర్ ఫ్లైఓవర్ సమీపంలోని %శాఖ బెలిఅవం% మద్యం దుకాణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ అధికారులతో కలిసి మద్యం బాటిళ్ల విక్రయ విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ %-% "%చీణాా% కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మద్యం దుకాణాల్లో క్యూఆర్ కోడ్ ఆధారంగా విక్రయాలు జరుగుతున్నాయా లేదా అన్నది పరిశీలిస్తున్నాము. ఈ చర్య మద్యం విక్రయాలలో పారదర్శకత, నియంత్రణను పెంపొందించడమే లక్ష్యంగా ఉంది," అన్నారు.ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా బాటిల్‌పై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి మద్యం మూలాన్ని, ప్రామాణికతను సులభంగా గుర్తించవచ్చని ఆయన తెలిపారు. ఈ విధానం నకిలీ మరియు కల్తీ మద్యం విక్రయాలను నిరోధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. "మద్యం విక్రేతలు క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసిన తరువాతే బాటిల్ విక్రయించాలి. ఒక్కరికి గరిష్ఠంగా మూడు బాటిళ్లు మాత్రమే విక్రయించాలి," అని బొండా ఉమా సూచించారు.మద్యం దుర్వినియోగాన్ని తగ్గించడం, వినియోగదారుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ నిబంధనలు రూపొందించబడ్డా యని, మద్యం సేవించే వారు కూడా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఆయన పిలుపునిచ్చారు. గత వైసీపీ ప్రభుత్వ కాలంలో కల్తీ మద్యం కారణంగా అనేక ప్రాణనష్టాలు సంభవించాయని గుర్తుచేస్తూ, అటువంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా %చీణాా% ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు. "వైకాపా ప్రభుత్వం కాలంలో లిక్కర్ మాఫియా ద్వారా వేల కోట్లు దోచుకున్నారు. ఇప్పుడు ఆ అక్రమాలను దాచేందుకు కుట్రలు చేస్తున్నారు," అని బొండా ఉమా విమర్శించారు.కల్తీ మద్యం కేసులపై సిట్ (%ాం%) ఏర్పాటుచేయడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి తీసుకువస్తామని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే దిశగా నాణ్యమైన మద్యం విక్రయంపై దృష్టి సారించారని తెలిపారు. "నాసిరకం మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు. ప్రభుత్వం పారదర్శక మద్యం సరఫరా వ్యవస్థను కఠినంగా అమలు చేస్తుంది," అని ఆయన హెచ్చరించారు. మద్యం విక్రయా లలో అక్రమాలకు తావు లేకుండా క్రమం తప్పకుండా తనిఖీలు కొనసాగుతాయని, ప్రజల సహకారం కూడా అత్యంత అవసరమని బొండా ఉమా అన్నారు.

# ఈద్గా -దర్గా నూతన చైర్మన్‌లను అభినందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణంలోని బలుసుపాడు రోడ్డులో గల ఈద్గా చైర్మన్‌గా షేక్ అబ్దుల్ గఫూర్, దర్గా చైర్మన్‌గా షేక్ రఫీ ఇటీవల నియమితులైన సందర్భంగా, వారు తమ నియామక పత్రాలను అందుకొని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ను వారి నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా వక్ఫ్ బోర్డు నుండి వచ్చిన నియామక పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా నూతన చైర్మన్ లకు అందజేశారు. ఎమ్మెల్యే వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, వారి పదవీకాలం సమాజ అభివృద్ధి దిశగా ఫలప్రదంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాలలో ఉన్న ముస్లిం మైనారిటీ నాయకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కాకినాడలో యూత్ హాస్టల్ ఏర్పాటు చేయాలి

### కేంద్ర మంత్రిని కోరిన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్



**కాకినాడ జిల్లా అక్టోబర్ 23,( రిపబ్లిక్ న్యూస్)**

జిల్లా కేంద్రం కాకినాడలో కేంద్ర ప్రభుత్వ యూత్ హాస్టల్ పథకం కింద అధునాతన సౌకర్యాలతో యూత్ హాస్టల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యుడు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం కేంద్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి మాన్సుఖ్ మాండవియాకు లేఖ రాశారు. సముద్ర తీర ప్రాంతం ఉన్న కాకినాడ నగరం పర్యాటకంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందన్నారు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో కాకినాడ, అమలాపురం, రాజమండ్రి తదితర ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్న యువత కు ఉపయోగకరంగా ఉండేలా అత్యాధునిక హంగులతో కాకినాడలో యూత్ హాస్టల్ ఏర్పాటు చేయాలని కోరారు. తద్వారా స్థానిక యువతకు ఉపయోగకరంగా ఉండడంతో పాటు, ఇతర రాష్ట్రాల క్రీడలు, స్టడీ టూర్, విజ్ఞాన విహార యాత్రలు కోసం వచ్చే యువతకు సురక్షితమైన వసతి కల్పించేందుకు అవకాశం ఏర్పడుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన సదస్సు.

### ఆరోగ్యకరమైన అలవాట్లే వ్యాధులను దూరం చేస్తాయి ... డాక్టర్ అడబాల మాధవి, గైనకాలజిస్ట్

**కాకినాడ అక్టోబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**

స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం మరియు కాకినాడ ఐడిఏ సంయుక్త ఆధ్వర్యంలో రొమ్ము క్యాన్సర్ నివారణ మరియు బాలిక ల సాధారణ సమస్యల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.

క్యాన్సర్ అవగాహన మాసోత్సవాలలో భాగంగా యుక్తవయస్సులో బాలికలకు రొమ్ము క్యాన్సర్ నివారణ మరియు మహిళల సాధారణ సమస్యలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నాయుడు అధ్యక్షత వహించగా, గౌరవ అతిథిగా ఐ డి ఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ, ముఖ్యఅతిథిగా ఆత్మీయ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ అడబాల మాధవి విచ్చేశారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ ఈ విధమైన అవగాహన కార్యక్రమాలు చాలా అవసరమని, ముందు జాగ్రత్తలు తీసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన



కాకినాడ ఐడిఏ కార్యదర్శి డాక్టర్ అడ్డాల విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహార నియమాలపై ప్రసంగించారు.ముఖ్య అతిథి డాక్టర్ మాధవి మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ ?రొమ్ము కణజాలంలో కణాలు అసాధారణంగా మరియు అదుపులేకుండా పెరగడం వలన ఏర్పడే కణితి (గడ్డ) రొమ్ము క్యాన్సర్. ఇది శరీరంలోని ఇతర భాగాలకు కూడా వ్యాపించవచ్చు అని వివరించారు వ్యాధి లక్షణాలను తెలియజేశారు. రేడియేషన్ థెరపీ, కీమోథెరపీ,హార్మోన్ థెరపీ,టార్గెటెడ్ థెరపీ వంటి అంశాలతో



పాటు, క్యాన్సర్ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు స్త్రీ సంబంధమైన సాధారణ వ్యాధుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ , ఐ డి ఏ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఆకాంక్షిత బ్లాకులు ఆదర్శ బ్లాకుల దిశగా... పెనుగంచిప్రోలు మండలంలో వేగవంతమైన అభివృద్ధి

### - 40 సూచికల్లో 25లో శాతం వంద పురోగతి నమోదు

**ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లాలోని ఆకాంక్షిత బ్లాక్ కార్యక్రమం (%ాదీా%) కింద ఉన్న పెనుగంచిప్రోలు మరియు ఇబ్రహీంపట్నం మండలాలను ఆదర్శ బ్లాకులుగా తీర్చిదిద్దేందు కు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో పెనుగంచిప్రోలు మండలంలో 40 అభివృద్ధి సూచికల్లో ఇప్పటికే 25 సూచికల్లో శాతం 100 పురోగతి సాధించిందని కేంద్ర ప్రభారీ అధికారి నెలపట్ల అశోక్‌బాబు తెలిపారు.

కేంద్ర జల మిషన్ డైరెక్టర్‌గా, అలాగే ఆకాంక్షిత బ్లాక్ ప్రోగ్రాం ప్రభారీ అధికారిగా అశోక్‌బాబు గురువారం పెనుగంచిప్రోలు మండలంలో పర్యటించారు. పర్యటనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రం, పశు చికిత్సా కేంద్రం, పాఠశాలలను సందర్శించి సేవల స్థాయిని పరిశీలించారు. ఆరోగ్య సేవలు, వ్యాధి నిర్ధారణ, ప్రసూతి సేవలు, టీబీ చికిత్స, పోషకా హారం పంపిణీ తదితర అంశాలను సమీక్షించారు.

అతను ఉపాధ్యాయులు, పశు రైతులు, గర్భిణీలు, చిన్నారు లతో సంభాషించి ప్రభుత్వ పథకాల అమలు విధానాన్ని తెలుసుకున్నారు. వ్యాధుల నియంత్రణ, పశుసంవర్ధక



సేవలు, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, మరియు పిల్లల విద్యా ప్రమాణాల పెంపుపై అధికారులు చేపట్టిన చర్యలను ఆయన అభినందించారు.

అశోక్‌బాబు మాట్లాడుతూ ు దేశవ్యాప్తంగా ఎంపికైన 500 ఆకాంక్షిత బ్లాకుల్లో ఎన్టీఆర్ జిల్లాకు చెందిన పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయని చెప్పారు. వైద్య ఆరోగ్యం, విద్య, వ్యవసాయ అనుబంధ సేవలు, మౌలిక వసతులు, సామాజిక అభివృద్ధి అనే ఐదు ఇతి వృత్తాలపై నిరంతర పర్యవేక్షణ జరుగుతోందన్నారు.



ఇటీవల గర్భిణీల రిజిస్ట్రేషన్, హైపర్‌టెన్షన్ స్క్రీనింగ్, డయాబెటిస్ స్క్రీనింగ్, పోషకాహారం, భూసార పరీక్ష కార్డుల జారీ, స్వయం సహాయక సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ వంటి ఆరు సూచికల్లో 100 శాతం ఫలితాలు సాధించి నీతి ఆయోగ్ బంగారు పతకం అందుకున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో బాలకృష్ణ, ఎంపీపీ గాంధీ, జెడ్పీటీసీ నాగమణి, సర్పంచ్ పద్మకుమారి, డీఎంహెచ్‌వో డా.సుహాసిని, ఐసీడీఎస్ పీడీ రుక్సానా సుల్తానా బేగం, పశు సంవర్ధక అధికారి డా.విద్యా సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రామకుప్పం మండలం పంచాయతీ కమిటీల ఎంపిక

### పాల్గొంటున్న ముఖ్య అతిథి ఎమ్మెల్సీ భరత్







**రామకుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 23**

కొంగనపల్లి పంచాయతీల :%YSRCP% పంచాయతీ కమిటీలు ఏర్పాటు కో సం సర్పంచ్ అరవింద్ వారి పాం హౌస్ నందు 24-10-2025 శుక్రవారం సమావేశాలు ఏర్పాటు చేయడమైనది.

కొంగనపల్లి : ఉదయం 10:00 లకు సర్పంచ్ అరవింద్ వారి పాం హౌస్ దగ్గర.

చెల్దిగానిపల్లి : 11గంటకు బైబాష్ పక్కన జ్యూస్ ప్యాక్టరీ దగ్గర.

రాజుపేట:మధ్యాహ్నం 12గంటలకు సర్పంచ్ మురుగేశ్ వల్ల ఇంటిదగ్గర

ఈ కార్యక్రమానికి మన ప్రియతమ ఎమ్మెల్సీ భరత్ గారు ఈ కార్యక్రమాలలో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. కావున ఈ పంచాయతీల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, పార్టీలో వివిధ హోదాల్లో ఉన్నవారు, మాజీ ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు విధిగా పాల్గొనాలని కోరుతున్నాం రామకుప్పం మండల అధ్యక్షులు బాబు రెడ్డి గారు తెలియజేశారు.

# ముప్పాళ్ళ గ్రామాభివృద్ధికి సీఎం నారా చంద్రబాబునాయుడు నుండి 2 కోట్ల నిధుల మంజూరు

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)**





నందిగామ నియోజకవర్గంలోని ముప్పాళ్ళ గ్రామ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ?2 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసినట్లు ప్రభుత్వ ఉత్తర్వులు విడుదలయ్యాయి. ఇటీవల నందిగామ పర్యటనలో భాగంగా ముప్పాళ్ళ గ్రామ అభివృద్ధికి సీఎం ఇచ్చిన హామీని నెరవేర్చారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ు "దేశంలోనే ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందిన ముప్పాళ్ళ గ్రామానికి అదనపు మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రెండు కోట్ల నిధులను మంజూరు చేసినందుకు సీఎం కు హృదయపూర్వక ధన్య వాదాలు. గ్రామ ప్రజలసంక్షేమం, సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది" అని తెలిపారు. గ్రామంలో రోడ్లు, తాగునీటి సదు పాయాలు, శానిటేషన్, విద్యా మరియు ఆరోగ్య రంగాల్లో ఆధునిక సదుపాయాల ఏర్పాటుకు పనులు త్వరలో ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. ముప్పాళ్ళ గ్రామ ప్రజలు సీఎం నారా చంద్రబాబు నాయుడు నిర్ణయాన్ని హర్షిస్తూ, తమ గ్రామ అభివృద్ధి పట్ల చూపిన శ్రద్ధకు కృతజ్ఞతలు తెలిపారు.

# 69వ నందిగామ డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ ప్రారంభం

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) లాంఛనంగా ప్రారంభించారు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)**

జగ్గయ్యపేట మండలం చిలకలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ నందిగామ డివిజన్ స్థాయి స్కూల్ గేమ్స్ సెలక్షన్ పోటీలను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గురువారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు.ఎమ్మెల్యే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యం మరియు మానసిక స్థైర్యం పెరుగుతుందని





అభిప్రాయ పడ్డారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు. "తల్లికి వందనం" పథకం కింద ప్రతి పిల్లవాడు, పిల్లవాడు ప్రయోజనం పొందుతుండడం గత ప్రభుత్వంతో పోల్చితే ముఖ్యమంత్రి విద్య పట్ల ఆసక్తిని మరియు భవిష్యత్ తరాల పట్ల ఉన్న దృష్టికోణాన్ని స్పష్టంగా తెలియజేస్తుందని అన్నారు. తరువాత ప్రారంభ క్రీడల్లో విద్యార్థులు ఉత్సాహం గా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు, క్రీడా విభాగాధికారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సత్యనారాయణ స్వామివారి దర్శనం చేసిన సామినేని దంపతులు



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను, ఆయన సతీమణి సామినేని విమలభాను కుటుంబ సమేతం గా స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.





# ఉత్సాహంగా ఎన్టీఆర్ జిల్లా యువజనోత్సవాలు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)**

ఎన్టీఆర్ జిల్లా యువజనోత్స వాలు విజయవాడ కేబీఎన్ కళాశాలలో గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్ర మాన్ని యువజన సర్వీసుల శాఖ, స్టెప్, క్రిషి సంయుక్తంగా ఆధ్వర్యం వహించింది.

విజయవాడ ఆర్డిఓ కె.చైతన్య ముఖ్యఅతిథిగా హాజరై, యువత కళా నైపుణ్యాలను ప్రదర్శించేందుకు యువజనోత్స వాలు అద్భుత వేదికనిఅన్నారు. జిల్లా యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలలో ప్రతిభ చూపి మంచి పేరు తెచ్చుకోవాలని ప్రోత్సహిం చారు. ఎన్టీఆర్ జిల్లా యువజన సంక్షేమాధికారి %డ% ముఖ్య కార్య నిర్వహణాధికారి యు.శ్రీనివాస రావు మాట్లాడుతూ, జిల్లా స్థాయి విజేతలు రాష్ట్ర స్థాయి లో పోటీపడతారని, ప్రతీ ఏటా స్వామి వివేకానంద జయంతి సందర్భంగా న్యూఢిల్లీ జాతీయ స్థాయి యువజనోత్సవాలలో పాల్గొనే అవకాశం కలుగు తుందని చెప్పారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కళాశాల విద్యార్థులు బృంద గానం, నృత్యం, చిత్రలేఖనం, స్టోరీ రైటింగ్, పోయెట్రీ, డిక్ల మేషన్ వంటి విభాగాల్లో పోటీగా అద్భుత ప్రదర్శనలు చూపించారు.

**ప్రముఖ విజేతలు:**

జానపద గీతాలు: ఎం. సింధు రాజేశ్వరి బృందం (1వ స్థానం), టి. కిరణ్ బృందం (2వ స్థానం)

జానపద నృత్యం: విఘ్నేష్ కార్తికేయ బృందం (1వ స్థానం), కౌశిక్ బృందం (2వ స్థానం)



సైన్స్ మేళ: కే. అఖిల బృందం (1వ స్థానం), సిహెచ్. హాసిని బృందం (2వ స్థానం)

స్టోరీ రైటింగ్: కే. బాల మణి ప్రసాద్ (1వ బహుమతి), కె. ప్రదీప్ కుమార్ (2వ బహుమతి)

పోయెట్రీ: ఎం. శ్రీలేఖ (1వ స్థానం), వి. వర్షిణి (2వ స్థానం)

చిత్రలేఖనం: డి. సుధీక్ష, ఎం. శ్రీ వైష్ణవి


డిక్లమేషన్: కే. శ్రావణి (1వ బహుమతి), ఎస్కే. నదియా (2వ బహుమతి)

విజేతలకు ఆర్డిఓ కె.చైతన్య, మై భారత్, యువత ఆఫీసర్ సుంకర రాము మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కేబీఎన్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. వి.నారాయణరావు, ప్రిన్సిపల్ జి.కృష్ణవేణి, సెక్రటరీ డా. టి. శ్రీనివాస్, స్టెప్ క్రిషి మేనేజర్ డి. సుబ్బారావు, యువజన సర్వీసుల శాఖ ఫీల్డ్ ఆఫీసర్ అభిజ్ఞాన్, సిబ్బంది, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# చందర్లపాడు గ్రామంలో దేవాలయ గోవుల దురవస్థ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)**



ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండల కేంద్రమైన చందర్లపాడు గ్రామంలో దేవాలయాలకు చెందిన గోవుల సంరక్షణ ప్రశ్నార్థకంగా మారింది. గ్రామ పరిధిలో ఉన్న వివిధ దేవాలయాల గోవులకు ఎటువంటి పశు వైద్య సేవలు అందకపోవడం గ్రామ ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది.గ్రామ సాంప్రదాయం ప్రకారం, రైతు కుటుంబాలు దేవాలయా లకు గోవులను సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం. పూజా కార్యక్రమాల సమయం లో ఈ గోవులను అమ్మవారికి అర్పిస్తారు. మిగిలిన కాలంలో ఇవి గ్రామ పరిధిలో సంచరిస్తూ ఉంటాయి. అయితే ఈ గోవులు ప్రమాదాలు ఎదుర్కొన్నా, అనారోగ్యానికి గురైనా పట్టించుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వ పశువైద్యులు కూడా ఈ అంశంపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇటీవల గ్రామం లో ఒక లేగ దూడకు కరెంట్ షాక్ తగలడంతో దాని కాలు తీవ్రంగా గాయపడింది. ఆ దూడ రోజుకు సగం కిలోమీటరు నడవడానికే ఒకరోజు పడుతోంది. ఈ ఘటన గ్రామంలో పశు వైద్య సేవల కొరతను బహిర్గతం చేసింది.గ్రామ ప్రజలు, దేవాలయ కమిటీలు కలిసి ఈ సమస్యపై ప్రభుత్వ దృష్టిని ఆకర్షించి, శాశ్వత పరిష్కారం కోరుతున్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నంద్యాలలో కోటి సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభం- వైఎస్ఆర్సిపి.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద, మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు రాష్ట్రంలో 17 కొత్త మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టి అందులో భాగంగా తొలిదశలో ఐదు మెడికల్ కళాశాలలను విజయవంతంగా ప్రారంభించి నేటికీ ఆ కళాశాలలో వైద్య విద్య కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత వైసీపీ ప్రభుత్వం నూతనంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం ఎంతో దుర్మార్గమైన చర్య అని, ఈ విధానాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు నేడు నంద్యాలలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నేతృత్వంలో నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ సెంటర్ నందు మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకుడు నంద్యాల మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, వైసిపి కౌన్సిలర్లు వైఎస్ఆర్సిపి



నాయకులు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్ మరియు వైసిపి కౌన్సిలర్లు మాట్లాడుతూ... పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వైద్య సేవలను అందించేందుకు రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి ప్రభుత్వం హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి 17 నూతన మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా తొలి దశలో 5 మెడికల్ కళాశాలలను ప్రారంభించి కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. మరికొన్ని మెడికల్ కళాశాలలో నిర్మాణం పూర్తయిన నేపథ్యంలో వాటిని కూటమి ప్రభుత్వం కొనసాగించకుండా అడ్డుకుంటూ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేసేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నేడు కోటి సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ ఉద్యమానికి ప్రజలు కార్యకర్తలు నాయకులు తమ పూర్తి మద్దతును ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో కోటి సంతకాల సేకరణ పూర్తయిన తర్వాత వైఎస్ఆర్సిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర గవర్నర్ ను కలిసి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని తెలియజేస్తూ వైద్య విద్యార్థులకు న్యాయం చేయాలని కోరడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కౌన్సిలర్ లు సాదిక్ బాష, సమ్మద్, ఆరీఫ్ నాయక్, కలామ్ ,బాషా, తమీమ్, మజీద్, వైసీపీ నాయకులు అనిల్ అమృతరాజ్,మున్నయ్య,కన్నమ్మ,,లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, కత్తి శంకర్, దండే సుధాకర్, గన్ని కరీం, మాజీ మార్కెట్ యాడ్ వైస్ చైర్మన్ చుమ్మా నాగన్న, సోహెల్ రానా, జుబేర్, చాంద్ బి, కుమ్మరి రాముడు, ఎర్రన్న, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా బొజ్జా వెంకటరెడ్డి 23వ వర్ధంతి.

## నంద్యాల పెద్దాయన నిబద్ధత, సేవా దృక్పథం స్ఫూర్తిదాయకం.

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):**
గురువారం నంద్యాల పట్టణంలోని బొజ్జ వెంకటరెడ్డి అగ్రికల్చర్ ఫౌండేషన్ కార్యాలయంలో బొజ్జా వెంకటరెడ్డి గారి 23 వ వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘనమైన కార్యక్రమాన్ని నిర్వహించారు. బొజ్జా వెంకటరెడ్డి అగ్రికల్చరల్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ బొజ్జా దశరథరామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, రాయలసీమ సాగునీటి సాధన సమితి కార్యవర్గ సభ్యులు, స్థానిక ప్రముఖులు మరియు రైతు సంఘ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ శ్రీ బొజ్జ వెంకటరెడ్డి గారు నిబద్ధత, నైతికత, సేవా భావం కలిగిన ఆదర్శ ప్రజానాయకుడని, ఆయన గ్రామీణాభివృద్ధి, వ్యవసాయరంగ ప్రగతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సర్పంచ్‌గా ప్రారంభమైన ఆయన ప్రజాసేవా యాత్ర శాసన సభ, పార్లమెంట్, జాతీయ స్థాయి నేతృత్వ స్థాయికి చేరి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిందని కొనియాడారు..శ్రీ వెంకటరెడ్డి గారు 1932లో నంద్యాల తాలూకా పులిమద్ది గ్రామంలో జన్మించారు. న్యాయశాస్త్ర విద్య అనంతరం 1956లో సర్పంచ్‌గా ఎన్నికై ప్రజాసేవా పథాన్ని ప్రారంభించారు. అనంతరం నంద్యాల సమితి అధ్యక్షుడిగా (1962%-%1973), భూసంస్థ సహకార బ్యాంకు అధ్యక్షుడిగా (1964%-%1971), శాసనసభ్యుడిగా (1962%-%1978) మరియు



పార్లమెంట్ సభ్యుడిగా (1989%-%1991) సేవలందించిన వెంకటరెడ్డి గారు

న్యాయవాది, రైతు, శాసనకర్త, పార్లమెంటేరియన్, సంస్కర్తగా భిన్న భూమికల్లో ప్రజల కోసం పనిచేశారని అన్నారు. శాసనసభ్యుడిగా ఉన్న సమయంలో రోడ్లు, విద్యా సదుపాయాలు, పాఠశాలలు, వ్యవసాయ ప్రోత్సాహక కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారన్నారు. నంద్యాలలో సామరస్య వాతావరణాన్ని నెలకొల్పి, ప్రాంతీయ వివాదాలను సక్రమంగా పరిష్కరించి అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను సాధించారని తెలిపారు. దేశ రాజకీయాలలోనూ ఆయన ప్రతిభ ప్రత్యేకంగా నిలిచిందనీ 1977లో నీలం సంజీవరెడ్డి గారి విజయానికి కీలకంగా సహకరించిన ఆయన, 1991 మరియు 1996లో ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు గారి ఎన్నికలలో ప్రధాన పాత్ర పోషించారని గుర్తు చేసారు. జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా వ్యవహరిస్తూ రైతుల కోసం శిక్షణా కార్యక్రమాలు, సీడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, కొల్డ్ స్టోరేజ్‌లు, గిడ్డంగులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా అమలు చేసిన గొప్ప వ్యక్తనీ,రాయలసీమ సాగునీటి అభివృద్ధికి శ్రీ వెంకటరెడ్డి గారు చూపిన నిబద్ధత విశేషమైందని పేర్కొన్నారు.
ప్రధానంగా శ్రీశైలం కుడికాలువ లో గోరుకల్లు రిజర్వాయర్ నిర్మాణం కోసం ఆయన చేసిన కృషి వల్ల రాయలసీమ రైతులకు దీర్ఘకాలిక లాభాలు కలిగాయని ఆ మహనీయుడిని నేటి రాజకీయ నాయకులు స్ఫూర్తిగా తీసుకోవాలని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రస్ట్ సభ్యులు చెరుకూరి వెంకటేశ్వర నాయుడు, నిట్టూరు సుధాకర్ రావు, విశ్రాంత యూనియన్ బ్యాంక్ ఎజియం శివనాగిరెడ్డి, సత్యనారాయణరెడ్డి, గోపాల్ రెడ్డి, న్యాయవాది అసదుల్లా, రాయలసీమ సాగునీటి సాధన సమితి ఉపాధ్యక్షులు ఏరువ రామచంద్రారెడ్డి, కార్యదర్శి మహేశ్వరరెడ్డి, కార్యవర్గ సభ్యులు పట్నం రాముడు, భాస్కర్ రెడ్డి, కొమ్మా శ్రీహరి, మద్దిలేటిరెడ్డి, జానోజాగో మహబూబ్ భాష, క్రిష్ణమోహన్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ బొజ్జ వెంకటరెడ్డి గారి సేవలను స్మరించుకుంటూ ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక స్మారక పత్రాన్ని విడుదల చేశారు.

# రాయలసీమ సాగునీటి సమితి ఆధ్వర్యంలో నేడు నంద్యాలలో బహిరంగసభ.

**రాయలసీమ సాగునీటి హక్కుల పరిరక్షణే ధ్యేయంగా బహిరంగసభ.**

**బహిరంగసభకు ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక నాయకులు వడ్డే, మహదేవ్ మరియు కోస్తా, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజాసంఘాల నాయకులు.**

**సభను విజయవంతం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చిన బొజ్జా దశరథరామిరెడ్డి.**

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):**
రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో, ఆంధ్ర ఉద్యమాల ఐక్యవేదిక భాగస్వామ్యంతో అక్టోబర్ 24, 2025 న నంద్యాల పట్టణంలోని మున్సిపల్ టౌన్ హాల్‌లో ఉదయం 9:00 గంటలకు బహిరంగ సభ నిర్వహించబడుతోంది. ఈ సభకు ఐక్యవేదిక చైర్మన్ వడ్డే శోభనాద్రీశ్వరరావు, కన్వీనర్ మహాదేవ్, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజా సంఘాల నాయకులు పాల్గొననున్నారు. ఈ బహిరంగసభను ప్రజలు



విజయవంతం చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం నంద్యాల సమితి కార్యాలయంలో బొజ్జా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ "రాయలసీమ నీటి హక్కులను రక్షించేందుకు, రాయలసీమకు న్యాయం జరిగేలా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నాము," అని బొజ్జా తెలిపారు.

**డిమాండ్లు:-** పెండింగ్‌లో ఉన్న అన్ని రాయలసీమ సాగునీటి ప్రాజెక్టు పనులు, పంటకాలువల నిర్మాణాలు తక్షణమే పూర్తి చేయాలి. శ్రీశైలం ప్రాజెక్టు విధివిధానాలను అమలు చేయాలి. శ్రీశైలం ప్రాజెక్టు నుంచి రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు బచావత్ ట్రిబ్యునల్ మరియు రాష్ట్ర విభజన చట్టం కల్పించిన హక్కులను అమలు పరచాలి. నిప్పులవాగు, గాలేరు%-%నగరి, కుందూనది విస్తరణ పనులను తక్షణమే ఆపాలి. రాజోలి, జోలదోరాశి తదితర రిజర్వాయర్ల నిర్మాణానికి సేకరించిన భూములకు తక్షణమే పరిహారం విడుదల చేయాలి. రాయలసీమ ఆయకట్టు స్థిరీకరణకు అవసరమైన రిజర్వాయర్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలి. పై డిమాండ్ల సాధనకై అక్టోబర్ 24న నంద్యాలలో జరిగే బహిరంగ సభలో ప్రజలందరూ పాల్గొని ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని బొజ్జా దశరథరామిరెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

**విధి నిర్వహణలో అమరులైన పోలీసు త్యాగాలను మరవద్దు...**

**జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్**

**విధి నిర్వహణలో అమరుడైన సురేంద్ర కుటుంబాన్ని పరామర్శించిన ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్**

**నంద్యాల క్రైం, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో అందరూ భాగస్వామ్యం కావాలని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ ఎం.జావళి ఆల్ఫోన్స్ విధి నిర్వహణలో అమరుడైన సురేంద్ర వారి కుటుంబాన్ని నంద్యాల పట్టణ కేంద్రంలోని వారి నివాసానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఎస్పీ సురేంద్ర భార్య శ్రావణి, కుమారులు సుభాష్, చైతన్య లతో మాట్లాడి వారి కష్టసుఖాలను తెలుసుకొని మీ యొక్క సమస్యలు ఏదైనా ఉన్న ఎడల వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి



పరిష్కరించేందుకు కృషి చేస్తానని భరోసా కల్పించడంతో పాటు పోలీస్ శాఖ మీ కుటుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీతో పాటు నంద్యాల 2 టౌన్ ఇన్స్పెక్టర్ అస్రర్ భాషా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# జగన్ ఊహాలోకంలోనే బతుకుతున్నాడు

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ: టిడిపి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు గురువారం గొల్లపూడి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గత ఐదేళ్ల పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించారు. జగన్ అబద్ధాలతో ప్రజలను మాయచేస్తున్నాడని, ఆయన ఇప్పుడు కూడా "ఊహాలోకంలోనే బతుకు తున్నాడు" అని దాడి చేశారు. ములకలపల్లి, ఇబ్రహీపట్నం నకిలీ మద్యం ఘటనలపై సిట్ విచారణలో వాస్తవాలు బయట పడుతున్న సందర్భంలో జగన్ తట్టుకోలేక కూటమి ప్రభుత్వంపై విషం కక్కుతున్నాడని ఆయన అన్నారు. గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్‌తో సంభాషిం చిన వీడియోను ఎందుకు చూపించలేదని ప్రశ్నించారు. భారీ పెట్టుబడులు తెస్తున్న సీఎం చంద్రబాబు,




నారా లోకేష్ ప్రయాణాలను జగన్ చూసి అసూయపడుతున్నాడని, భోగాపురం ఎయిర్‌పోర్టు, హైటెక్ సిటీ వంటి కీలక అభివృద్ధి కార్య క్రమాలను జగన్ నెరవేర్చలేదని ఉమామహేశ్వరరావు విమర్శించారు. అలాగే, ఉద్యోగు లకు జీతాలు చెల్లించలేని జగన్ ఇప్పుడు డిఏలపై మాట్లాడటం ఆవేదన కలిగిస్తోందన్నారు. మీడియా సంస్థలలో కూడా జగన్ పక్షపాతం చూసి ప్రజలు నమ్మకం కోల్పోయారని చెప్పారు.

# ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి.





**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 23,(రిపబ్లిక్ న్యూస్)::** భారతదేశంలోని ప్రముఖ పురుగుల మందు కంపెనీ ఇండోఫీల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా భారతదేశమంతటా 50 వేల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగింది. అందులో భాగంగా నంద్యాల జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాల లోని అపదబాందవ సేవ చైర్మన్ జీవీన్ శెట్టి మరియుకంపెనీ ప్రతినిధిలు ఏఎఫ్ఏం రామ్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో చదువుతున్న విద్యార్థుల తో కలిసి 80 మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధి రామ్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటడం వలన పర్యావరణంతో పాటు వాతావరణం కాలుష్యం కాకుండా అరికట్టి మంచి ఆక్సిజన్ తో మనం, మన ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. మానవ మనుగడ ముందుకు సాగాలంటే ప్రతి వ్యక్తి తప్పనిసరిగా ఒక మొక్క నాటడం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది,కంపెనీ ఉద్యోగులు డిజిఈ సుబ్బారెడ్డి, డిజిఓ లోకేష్ రెడ్డి, నవీన్ రెడ్డి,సతీష్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## విధుల్లో మరణించిన మరియు రిటైర్డ్ అయిన వారి కుటుంబ సభ్యులను విధుల్లోకి తీసుకోవాలి




**ఎమ్మిగనూరు, అక్టోబర్, 23,(రిపబ్లిక్ న్యూస్):** కార్మికులకు 12వ పిఆర్సి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించి మధ్యంతల మృతి 30% ఇవ్వాలని డిమాండ్లతో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు చఎమ్మిగనూరుబిపట్టణంలో గురువారం రోజున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా,అనంతరం మున్సిపల్ కమిషనర్ కు సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది:ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల అభివృద్ధి కోసమే విఎస్ఎస్

**:- సెక్షన్ ఆఫీసర్ కాసిం నాయక్**

**పెద్దదేవలాపురంలో వన సంరక్షణ సమితి కమిటీ నియామకం**



**బండి ఆత్మకూరు ,అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):-** అడవుల సంరక్షణ వాటి నిర్వహణ కోసమే గ్రామస్థాయిలో అటవీ వన సంరక్షణ సమితి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు నారపు రెడ్డి కుంట బీట్ సెక్షన్ ఆఫీసర్ కాసిం నాయక్ తెలిపారు. అటవీ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బండి ఆత్మకూరు రేంజ్ పరిధిలోని నారపు రెడ్డి కుంట నార్త్ బీట్ చెందిన పెద్దదేవలాపురం గ్రామంలో వన సంరక్షణ సమితి (విఎస్ఎస్) నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం స్థానిక గ్రామ సర్పంచ్ పెద్దన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అటవీ అధికారులు స్థానిక విఆర్ఓ రామకృష్ణ, గ్రామ ప్రజలతో కలిసి విఎస్ఎస్ కమిటీ చైర్మన్ గా మధు సుధాకర్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ గా ఉపేంద్ర ఆచారి, సెక్రటరీగా రాజేష్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రాజేష్,ప్రసన్న లను ఏనుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గం సమావేశం నిర్వహించారు. అటవీ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మండల సర్వసభ్య సమావేశం

**బండి ఆత్మకూరు, అక్టోబర్ 23,( రిపబ్లిక్ న్యూస్):-** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. గురువారం జరిగిన ఈ సమావేశంలో ఎంపీపీ అధికారులకు పలు సూచనలు చేశారు. అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసే బండి ఆత్మకూరు మండలాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు కృషి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే సభ దృష్టికి తీసుకురావాలని ఎంపీపీ సభ్యులను కోరారు. అనంతరం అధికారులు వారి శాఖల్లో జరిగిన ప్రగతి నివేదికలను సమావేశంలో చదివి వినిపించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ రాగాల రమణ, ఎంపీడీవో గాయత్రి, మీ దగ్గర గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు తదితరులు పాల్గొన్నారు.



**మాట్లాడుతున్న ఎంపీపీ సంజీవరెడ్డి**

# పట్టపగలే రేషన్ బియ్యం అక్రమ రవాణా

## బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్టపడేనా

### పిడియాక్ట్ నమోదు చేయకుండా మీనమేషాలు -ఇదే అలుసుగా తీసుకున్న అక్రమార్కులు

**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 16, (రిపబ్లిక్ న్యూస్):**
ప్రజా పంపిణీ రేషన్ బియ్యం 90 క్వింటాళ్లను అక్రమంగా కర్ణాటకకు తరలిస్తున్న కొందరు వ్యక్తులను, ఈచర్ వాహనాన్ని అధికారులు పట్టుకున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రేషన్ మాఫియా చెలరేగుతుంది. అడ్డుకట్ట వేయాల్సిన రెవిన్యూ అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, పోలీసులు, ప్రజా ప్రతినిధులు నిద్ర' మత్తు' వదలకుండా ఉన్నారు. అంటే ప్రజా పంపిణీ బియ్యం
జిల్లా సరిహద్దులు దాటి, రాష్ట్ర సరిహద్దులు దాటుతున్న కూడా అధికారులలో చలనం లేకపోవడం హాస్యాస్పదం. పౌరసరఫరాల శాఖ అధికారులు పర్యవేక్షణ గాలికొదిలేసి
మామూళ్ల మత్తులోనే మునిగి తేలుతున్నారు. ఇది ఇలా ఉండగా...
గురువారం ఉమ్మడి శ్రీ సత్యసాయి జిల్లా చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో 90 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ, పోలీసు అధికారులు పట్టుకున్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఈచర్ వాహనాన్ని రెవెన్యూ అధికారులు సీజ్ చేసి పోలీసులకు అప్పగించారు. అక్రమార్చినే ధ్యేయంగా రేషన్ బియ్యం దందాను నిర్వహిస్తున్న వ్యక్తులను చాకచక్యంగా పట్టుకున్న చెన్నేకొత్తపల్లి మండల తహసీల్దార్, సి.కె.పల్లి సబ్ ఇన్స్పెక్టర్, పోలీసులను ఉన్నతాధికారులు అభినందించారు.
అందులో భాగంగానే ... ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రజా పంపిణీ బియ్యం విచ్చలవిడిగా అక్రమ రవాణా జరుగుతోంది. అధికారులు నిద్ర' మత్తు' లోనే ఉన్నారు. రేషన్ బియ్యం మాఫియా ఏర్పరచుకున్న కూలీలతో ఇళ్ల దగ్గరకు వెళ్లి ప్రజా పంపిణీ బియ్యాన్ని కొలచి మూటలు గట్టి ఆటోలలో స్టాక్ పాయింట్లకు తోలుకొని అక్కడ నుంచి కర్ణాటక రాష్ట్రానికి లారీలు, ఐచర్ల భారీ వాహనాలలో తరలిపోతున్నాయి. దాదాపుగా ఒక్కో ఐచర్ కి 100 పైగా క్వింటాళ్ల రేషన్ బియ్యం లోడ్ చేసి తరలిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా రేషన్ మాఫియా దందా కోట్లలో వ్యాపారాన్ని దర్జాగా



చేస్తున్నారు. ఒక్కో రేషన్ మాఫియా దగ్గర 15 మంది కూలీలు, ఐదు ఆరు ఆటోలతో రోజుల తరబడి రేషన్ బియ్యాన్ని కొలచి , మూటలు గట్టి, ఒకచోటకు చేర్చి అక్కడ నుంచి భారీ వాహనాలలో ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. పౌర సరఫరాల శాఖ అధికారులు మామూళ్ల పర్వంలో మునిగిపోయి... మత్తు వదలకుండా ఉన్నారు. నెల మామూళ్లతోనే సరిపెట్టుకుంటున్నారు. ఒక్క అనంతపురం నగరంలోనే కాదు దాదాపుగా ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇదే తంతు జరుగుతోంది. పదుల సంఖ్యలో మాఫియాగా ఏర్పడి, రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నారు. నగరంలో రోజు దాదాపుగా వంద మందికి పైగా కూలీలతో దిన కూలీగా పని చేయించి ధనార్జనే ధ్యేయంగా బియ్యం వ్యాపారం కొనసాగిస్తూ ... కోట్ల రూపాయలను కూడగట్టుకున్నారు. చైన్ లింక్ తో ఉన్న ఈ మాఫియా ఆగడాలను పౌర సరఫరాల శాఖ అధికారులు , జిల్లా పోలీస్ యంత్రాంగం ఎందుకు అరికట్టలేక పోతున్నారు. ప్రభుత్వ అధికారులు విధి నిర్వాహణలో ఎందుకు అలసత్వాన్ని వీడలేక ఉన్నారు. నగరంలో పదుల సంఖ్యలో ఉన్న రేషన్ మాఫియా డాన్ ల ఆగడాలను ఎందుకు రెవెన్యూ అధికారులు, పోలీసు ఉన్నతాధికారులు, అరికట్టలేక పోతున్నారు ... రేషన్ బియ్యం దందాపై దృష్టి ఎందుకు పెట్టలేకపోతున్నారో... చైన్ లింక్ తో ఉన్న ఈ మాఫియా లీడర్ల వెనుక ఏ రాజకీయ పార్టీ నాయకులు ఉన్నారో .. అర్థం కాని పరిస్థితి జిల్లాలో ఏర్పడింది. ఒక్కో రేషన్ మాఫియా డాన్ ల పై ఎన్ని కేసులు ఉన్నాయి. అధికారులకు రేషన్ మాఫియా డాన్ లు ఎన్నిసార్లు చేతికి చిక్కి ఎంతమంది జైలుకు వెళ్లారు. తూతూ మంత్రంగా పోలీసులు కేసులు కట్టారేతప్ప... రేషన్ బియ్యాన్ని తోలుతున్న ఆటోలను , భారీ వాహనాలను ఇప్పటికి ఎన్ని సీజ్ చేశారు. ఇంకా ఆటోలు, భారీ వాహనాలపై ఎన్ని కేసులు ఉన్నాయి.

### పౌర సరఫరాల శాఖ అధికారులు వసూళ్ల పర్వం :

**వాటాలు పంచుకున్నట్లు ... రేషన్ మాఫియా డాన్ లు**
అర్బన్ లో 50 డివిజన్లను పంచుకొని బియ్యం అక్రమ రవాణా చేస్తూ .. కోట్లకు పడగలెత్తారు. వారిపై పదుల సంఖ్యలో కేసులు ఉన్నా కూడా , కోర్టు వాయిదాలకు తిరుగుతూ .... తిరిగి అడ్డదారిలో రేషన్ బియ్యాన్ని
రాష్ట్రాలు దాటిస్తున్నారు. ఇదంతా ఒక ఎత్తైతే పౌర సరఫరాల శాఖ అధికారులు, డిటిసిలు విధి నిర్వహణ , పర్యవేక్షణ కొరబడడంతో రేషన్ బియ్యం మాఫియా రెచ్చిపోతుంది. జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు, జిల్లా పోలీసు యంత్రాంగం చొరవచూపి... రేషన్ బియ్యం మాఫియా డాన్ ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని నగర ప్రజలు కోరుకుంటున్నారు.

ఇవన్నీ జిల్లా అధికారులు లెక్క కట్టగలరా... మరి ఎందుకు కళ్ళు మూసుకొని అధికారులు నగరంలో ప్రయాణం చేస్తున్నారు. రేషన్ బియ్యం తందా మాఫియాను చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు ఎందుకు. వీటన్నిటికీ ప్రభుత్వ అధికారుల దగ్గర సమాధానం ఉందా... కేవలం ఆఫీసులలో విధులు నిర్వహిస్తూ... పర్యవేక్షణ గాలికి వదిలేసి అధికారులు కాలయాపన చేస్తున్నారు. కళ్ళు మూసుకొని పిల్లి పాలు తాగినట్లు ... అధికారులు కళ్ళు మూసుకొని విధి నిర్వహణలు చేస్తే .... ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణా కాదా .... విధి నిర్వహణలో అధికారులు అలసత్వం వీడి.. తమ విధులను సక్రమంగా నిర్వర్తిస్తే ఎందుకు రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంది. అనంతపురం అర్బన్ లో 50 డివిజన్లో ప్రజా పంపిణీ బియ్యాన్ని ... రేషన్ బియ్యం అక్రమ మాఫియా టన్నుల్లో భారీ వాహనాలలో ప్రతినెల రాష్ట్ర సరిహద్దులు దాటి ఇతర రాష్ట్రాలకు తరలిపోతుంటే రెవిన్యూ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, జిల్లా పోలీస్ యంత్రాంగం ఎందుకు మౌనంగా ఉన్నారు.

### జిల్లా పోలీస్ యంత్రాంగం మౌనం:

జిల్లావ్యాప్తంగా రేషన్ మాఫియా రెచ్చిపోయి ఇతర రాష్ట్రాలకు ప్రజా పంపిణీ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్నా కూడా అధికారులలో చలనం లేకపోవడంతో మేడిపండు నెత్తి మీద పడ్డ చందంగా ఉంది. దీంతో అధికారులలో ఉలుకూ పలుకూ లేకపోవడం చూస్తూనే ఉన్నాం... ఇప్పటికైనా జిల్లా పోలీస్ యంత్రాంగం రేషన్ బియ్యం మాఫియా ఆగడాలను అరికడతారా అని జిల్లావ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. నగరంలో, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాకు జిల్లా అధికారులు ఎందుకు పులిస్టాప్ పెట్టలేకపోతున్నారు. జిల్లా అధికారులు మామూళ్ల మత్తులోనే మునిగారా... భారీ ముడుపులు అందుతుండడంతోనే జిల్లా పోలీస్ యంత్రాంగం మౌనంగా ఉన్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు, మామూళ్ల వసూళ్ల పర్వంలోనే మునికి తేలుతున్నారనేది నగ్నసత్యం. రేషన్ బియ్యం అక్రమ రవాణా దందా విచ్చలవిడిగా సాగుతున్న కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. కోట్లకు పడగలెత్తిన రేషన్ మాఫియా పై జిల్లా పోలీసు యంత్రాంగం మౌనం ఎందుకో మరి ... పిడియాక్ట్ నమోదు చేయకుండా మీనమేషాలు వేస్తున్న పోలీసులు... ఇదే అలుసుగా అక్రమార్కులు తీసుకున్న వైనం.... ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కనబడుతుంది. జిల్లాలో పడగవిప్పి బుసలు కొడుతున్న రేషన్ బియ్యం మాఫియా ఆగడాలకు ఇప్పటికైనా అడ్డు కట్టపడేనా .... జిల్లా పోలీస్ యంత్రాంగం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది వేచి చూడాల్సిందే...

---

## మైనర్ ఇరిగేషన్, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నింపే చర్యలు తీసుకోండి

### త్రాగునీటి ఎద్దడి నివారణకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయండి జిల్లా కలెక్టర్ డా. ఏ.సిరి

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 23)**
జిల్లాలోని అన్ని మైనర్ ఇరిగేషన్, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను తక్షణమే నీటితో నింపాలని, వేసవిలో త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులు ఆదేశించారు. కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఇరిగేషన్, ఆర్డబ్ల్యూఎస్, హెచ్ఎన్ఎస్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ %-% డిసెంబర్ 15 తర్వాత తుంగభద్ర డ్యాం గేట్ల మరమ్మత్తులు చేపట్టనున్నందున అప్పటికి జిల్లాకు కేటాయించిన నీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని 35 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు, 67 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు వెంటనే నింపే చర్యలు పూర్తిచేయాలని, వాటి ప్రస్తుత నీటి స్థాయి, నింపే గడువు వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.
తుంగభద్ర నుండి ప్రస్తుత నీటి సరఫరా



కొనసాగుతున్నందున కర్నూలు, గూడూరు, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలకు త్రాగునీటి సమస్యలేమీ లేవని అధికారులు తెలిపారు. డ్యాం మరమ్మత్తుల సమయంలో జిల్లాకు 10 టీఎంసీల నీరు (5 టీఎంసీలు డ్యాం ద్వారా, 5 టీఎంసీలు ఎల్ఎల్సి ద్వారా) రెండు విడతలుగా విడుదల చేయించుకోవాలని నిర్ణయించారు.
ఆదోని మున్సిపాలిటీకి తుంగభద్ర నీటిని సరఫరా చేసేందుకు ఎస్ఎస్ ట్యాంక్ మరమ్మతులు వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్యాం మరమ్మత్తుల సమయంలో నీటి వినియోగంపై రాష్ట్ర స్థాయి అధికారులకు లేఖ పంపే చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ నెలాఖరు వరకు సాగునీటి, త్రాగునీటి అవసరాలపై సమగ్ర నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఎస్ఈలకు ఆదేశాలు జారీ చేశారు.
సమావేశంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, హెచ్ఎన్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆర్డీవో సందీప్ కుమార్, డ్వామా పీడీ వెంకటరమణయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ భాస్కర్, మున్సిపల్ డెప్యూటీ ఇంజనీర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఉర్దూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ విడుదల

### నంద్యాలలో ఆవిష్కరించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ -మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు - మంత్రి ఫరూక్

**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రవ్యాప్తంగా ఉర్దూ మీడియం లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో స్టడీ మెటీరియల్ ను విడుదల చేశారు. సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సి ఈ డి ఎం ) ఆంధ్రప్రదేశ్ శాఖ రూపొందించిన ఉర్దూ మీడియం పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను రాష్ట్ర న్యాయ మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ గురువారం నంద్యాలలో ఆవిష్కరించారు. సిఈడిఎం సంచాలకుడు (ఎఫ్ఏసి), రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ,ఎండి యాకుబ్ భాష అధ్యక్షతన స్టడీ మెటీరియల్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మైనారిటీ మంత్రి ఫరూక్ మాట్లాడుతూ, పదవ తరగతి పాస్ అయితే జీవితం కూడా సగం పాస్ అయినట్లేనని అందువలన ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతి పాస్ కావాలనే సంకల్పంతో నిష్ణాతులచే స్టడీ మెటీరియల్ రూపొందించడం జరిగిందని అన్నారు. మైనారిటీలకు ఉన్నత విద్యతో పాటు, యు పి ఎస్ సి, ఏపీపీఎస్సీ, టెట్, నీట్,డీఎస్సీ లాంటి ఉద్యోగ పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా శిక్షణ ఇవ్వడం కోసం కూటమి




ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తో కూడిన చర్యలను అమలు చేస్తున్నదని అన్నారు. మైనారిటీ మంత్రిత్వ శాఖ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సిఈడిఎం కేంద్రాల ద్వారా మైనారిటీ విద్యార్థులకు ఉచిత విద్య,ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఉర్దూ విద్యార్థుల కోసం రూపొందించిన స్టడీ మెటీరియల్ ను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు సిఈడియం ద్వారా పంపుతున్నట్లు, అందుకు తగిన ఏర్పాట్లను వేగవంతం చేయాలని సంచాలకుడు యాకూబ్ భాషను మంత్రి ఫరూక్ ఆదేశించారు. రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలు, మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవడం ద్వారా మైనారిటీ విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని మంత్రి ఫరూక్ ఆకాంక్షించారు. సిఈడిఎం సంచాలకుడు యాకుబ్ భాష మాట్లాడుతూ మైనారిటీ మంత్రి ఫరూక్ ప్రత్యేక చొరవతో పబ్లిక్ పరీక్షలకు ఆరు నెలల ముందుగానే ఉర్దూ స్టడీ మెటీరియల్ ను రూపొందించడం జరిగిందని, నవంబర్ 5వ తేదీ లోపు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో ఉన్న ఉర్దూ పదవ తరగతి విద్యార్థులకు పంపిణీ చేస్తామన్నారు. అనంతరం నంద్యాల అసెంబ్లీ పరిధిలో ఉర్దూ మీడియం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను మంత్రి ఫరూక్ చేతుల మీదుగా సిఈడిఎం అధికారులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి, జిల్లా ఉర్దూ పాఠశాలల తనిఖీ అధికారి అస్మద్దీన్, పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## జనాభా లెక్కల ప్రీ-టెస్ట్ ఖచ్చితంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 23, (రిపబ్లిక్ న్యూస్):**మహానంది మండలంలో పైలట్ ప్రాతిపదికన జరగనున్న జనాభా లెక్కల ) ప్రీ-టెస్ట్ కార్యకలాపాలు ఖచ్చితత్వంతో, సమయపాలనతో సాగేందుకు సంపూర్ణ శిక్షణతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో 2027 జనాభా లెక్కల ముందస్తు సెన్సిటైజేషన్ కార్యక్రమాలపై నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణా సమావేశంలో కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రామునాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాబోయే 2027 జనాభా లెక్కల ప్రీ-టెస్ట్ కార్యకలాపాలు అత్యంత ప్రాధాన్యమైనవని, సెన్సస్ ప్రక్రియలో ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు సంపూర్ణ శిక్షణ పొంది ప్రతి ఇంటి వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఈ పనిని సమయపాలనతో, నిర్దిష్ట విధానంలో, సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా ఉపయోగించి పూర్తి చేయాలని ఆమె పేర్కొన్నారు. వచ్చే నెల 10 నుండి 30 వరకు మొదటి దశగా ఇళ్ల జాబితా మరియు ప్రాథమిక సర్వే నిర్వహించనున్నట్లు తెలియజేసి, ఈ దశకు అవసరమైన డిజిటల్ అసిస్టెంట్లకు ముందస్తు శిక్షణ ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టరేట్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్స్ నుంచి అసిస్టెంట్ డైరెక్టర్ సుప్రజ్, జిల్లా గణాంక అధికారి పోతల మోహనరమణ, స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్ మాధురి పాల్గొని సాంకేతిక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రీ-టెస్ట్ కార్యకలాపాల లక్ష్యాలు, విధానాలు, సమయపాలన, మరియు డేటా సేకరణలో అనుసరించాల్సిన ప్రమాణాలపై సవివరంగా చర్చించారు. గణాంక అధికారి పోతల మోహనరమణ మాట్లాడుతూ, సెన్సస్ కార్యకలాపాలు పూర్తిగా డిజిటల్ విధానంలో జరగనున్నాయని, అందుకోసం ప్రత్యేక మొబైల్ యాప్లు, డేటా ఎంట్రీ టూల్స్ వినియోగంపై అధికారులు, డీలింగ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించామని తెలిపారు. రాబోయే ప్రధాన జనాభా లెక్కల 2027 సన్నాహక దశలో ఈ ప్రీ-టెస్ట్ కీలక పాత్ర పోషిస్తుందని ఆయన వివరించారు. జిల్లాలో జనాభా లెక్కల ముందస్తు పరీక్ష కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సమన్వయం, శిక్షణ, క్షేత్ర స్థాయి వ్యూహాల రూపకల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశం చివర్లో జిల్లా అధికారులతో ఇంటరాక్టివ్ సెషన్ నిర్వహించి, క్షేత్రస్థాయి అమలు పద్ధతులు, సాంకేతిక సమస్యలు, పరిష్కారాలపై చర్చించారు.

## ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లలో రుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించాలి -జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 23)**
ఎన్టీఆర్ అన్న క్యాంటీన్ లలో రుచికరమైన, పరిశుభ్రమైన ఆహారాన్ని ప్రజలకు అందించాలన్నారు జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి. మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఆమె మాట్లాడుతూ ు “ప్రతిరోజు అన్న క్యాంటీన్ లను తనిఖీ చేయాలి. ప్రజల ఐవీఆర్ఎస్ ఫీడ్బ్యాక్ ఆధారంగా లోపాలు లేకుండా నాణ్యమైన భోజనం అందించాలి” అని ఆదేశించారు.
ఇస్కాన్ హరే కృష్ణ మిషన్ ప్రతినిధులతో సమావేశమై, “సాంబారు చిక్కగా ఉండడం, కొద్దిగా కారంగా ఉంటే రుచికరంగా ఉండడం, కూరల్లో కాయగూరలుఈ సరిపడగా ఉండడం వంటి ప్రజల సూచనలను వెంటనే అమలు చేయాలి” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఆదోని కమిషనర్ కృష్ణ, ఎమ్మిగనూరు కమిషనర్ గంగిరెడ్డి, గూడూరు ఇన్చార్జ్ కమిషనర్లు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



## రాయికల్ గుడికోట లో 25 న ధ్యాన ఆత్మజ్ఞాన ఉచిత శిబిరం





**రాయికల్ పట్టణం, అక్టోబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ గుడి కొట కల్యాణ మంటపం లో 25న తటవర్తి రాఘవ రావు భీమవరం ఒక్క రోజు ఉచిత ధ్యాన–ఆత్మజ్ఞాన శిబిరం కలదు కావున అందరు పిరమిడ్ మాస్టర్స్ రాగలరాని ఈ కార్యక్రమం కి వచ్చే ధ్యానులకి, మాస్టర్స్ అన్నప్రసాదం అందించబడును కావున అన్నప్రసాదం కోసం విరాళాలు వస్తురూపేణా, ధన సహాయం చేసే వారు.ఈ క్రింది నెంబర్ కి ఫోన్ పే మరియు 9959070901 గోగుల్పే చేయగలరు.

## రోడ్డు మరమ్మతులు చేపిస్తున్న ఎస్ ఐ



**అక్టోబర్ 23(రిపబ్లిక్ న్యూస్) నర్సాపూర్ ప్రతినిధి**
చహత్నూర గ్రామం నుండి దౌల్తాబాద్ వెళ్లే ప్రధాన రహదారి పై ఉన్న గుంతలను దగ్గర నుండి రహదారి మరమ్మత్తులను చేయిస్తున్న హత్నూర మండల స్థానిక" ఎస్సై శ్రీధర్ రెడ్డి "గారు సొంత నిధులతో రహదారి మరమ్మత్తులు చేపట్టిన ఎస్సై గారికి మనస్ఫూర్తిగా అభినందనలు



## జగన్నాథ్ పూర్ ఆదివాసి దీపావలి వేడుకల్లో బిజెపి నాయకుల సంబరాలు



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల్ జిల్లా రాయికల్ మండలం జగనాథ్ పూర్ లోఆదివాసీ దీపావళి సంబరాలు కార్యక్రమం లో బీజేపీ నాయకులు పడాల తిరుపతి మాజి ఎంపీపీ మరియు మాజి సర్పంచ్ %ఴ%ఎంపీటీసీ ఆత్రం బిరసావ్, సిడం బీమ్ రావ్ సుధాకర్ గారు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.....

## కాబోయే పెళ్లి కుమార్తెకు తాళిబొట్టు మెట్లు వితరణ




**చౌడేపల్లి అక్టోబరు 23 రిపబ్లిక్ న్యూస్**
నూతనంగా వివాహం చేసుకోబోయే పెళ్లి కుమార్తెకు తాళిబొట్టు మెట్లు విరాళంగా అందించారు. మండలంలోని ఏ కొత్తకోట పంచాయతీ అగ్రహారంకు చెందిన చంద్ర కుమార్తె నూతన వధువు శ్రావణి కి దాత ఆనందాచార్యులు ఆయన సతీమణి చాముండేశ్వరిలు అందించారు ఈ మేరకు పుంగనూరు రూరల్ సీఐ రాంభూపాల్ చేతుల మీదుగా నూతన వధువుకు రూ 15 వేలు విలువచేసే కళ్యాణ హాలీవుడ్ కాళీ మెట్లు నూతన వస్త్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

# పిజిటెట్ భాషల సిలబస్ మార్పుకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వినతి...

**-ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్**




రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (RUPP-TG)
తెలంగాణ రాష్ట్ర శాఖ: Estd:1927;Regd:4/1928;
TS REGD:128; rupptsjgl2016@gmail.com

తేది: 23/10/2025

శ్రీయుత గౌరవనీయులైన ముఖ్యమంత్రి వర్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ గారికి,

ఆర్యా!

విషయం: TGTET Paper 2 లో ఆంధ్రప్రదేశ్ లో మాదిరిగా భాషోపాధ్యాయులు (తెలుగు, హిందీ, ఉర్దూ, మరాఠీ, కన్నడ, సంస్కృతం) రాసే టెట్ పరీక్షలలో సిలబస్ మార్పు చేయుట గూర్చి RUPP-TG వినతి.

పై విషయం పురస్కరించుకుని తమరితో మనవి చేయునది ఏమనగా తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న TGTET నందు Paper -2 లో తెలుగు, హిందీ, ఆంగ్లం, ఉర్దూ, సంస్కృతం, కన్నడ మరాఠీ మొదలగు సబ్జెక్టులకు సంబంధించిన కంటెంట్ సిలబస్ (60 మార్కులు) లో లేకపోవడం వల్ల భాషోపాధ్యాయులకు అర్హత సాధించడం చాలా కష్టంగా మారింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాషోపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న టెట్ టెట్ పేపర్-2 లో కంటెంట్ 60 మార్కులతో నిర్వహిస్తున్నారు.

కావున ఆంధ్రప్రదేశ్ మాదిరిగా భాషోపాధ్యాయుల టెట్ పేపర్ 2 లో సిలబస్ ను సంబంధిత సబ్జెక్టులలో కంటెంట్ 60 మార్కులు ఉండేలాగా మార్పు చేయగలరని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘం పక్షాన సవినయంగా కోరుతూ వినతిపత్రం సమర్పించనైనది.

కృతజ్ఞతలతో...

Copy To:
1), గౌరవ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ గారికి, (mail & Reg.post),
2), గౌరవ ముఖ్యకార్యదర్శి పాఠశాల విద్యాశాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ గారికి, (Mail & Reg.post)

భవదీయ,
రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ (RUPP) తెలంగాణ రాష్ట్ర శాఖ.
రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు: వేల్పుల స్వామి యాదవ్ (9440236817)

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న టిజిటెట్ నందు పేపర్ –2 లో తెలుగు, హిందీ, ఆంగ్లం, ఉర్దూ, సంస్కృతం, కన్నడ మరాఠీ మొదలగు సబ్జెక్టులకు సంబంధించిన కంటెంట్ సిలబస్ 60 మార్కులు లేకపోవడం వలన భాషోపాధ్యాయులకు అర్హత సాధించడం చాలా కష్టంగా మారిందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భాషోపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న టెట్ పేపర్–2 లో కంటెంట్ 60 మార్కులతో నిర్వహిస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ మాదిరిగా తెలంగాణ లో కూడా భాషోపాధ్యాయుల టెట్ పేపర్ 2 సిలబస్ ను సంబంధిత సబ్జెక్టులలో కంటెంట్ 60 మార్కులు ఉండేలాగా మార్పు చేసి న్యాయం చేయాలని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు సంఘం పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శిని కోరుతూ వినతిపత్రం సమర్పించినట్లు రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ గారిని పరామర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 24ప్రజా రిపబ్లిక్ న్యూస్**
నారాయణఖేడ్ నియోజకవర్గంహైదరాబాద్ లోని పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతూన్న మాజీ ఎమ్మెల్సీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాములు నాయక్ గారిని పరామర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి
వి.హనుమంత రావు మాజీ రాజ్యసభ సభ్యులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు వారితో పాటు శివ రాథోడ్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తదితర ముఖ్య నాయకులు ఉన్నారు.

## పరారీలో ఉన్న నిందితున్ని పట్టుకున్న పోలీసులు

**చౌడేపల్లి అక్టోబర్ 23 రిపబ్లిక్ న్యూస్**
చౌడేపల్లి మండలం పరిధిలోనీ దుర్గసముద్రం పంచాయతీ బస్సు షెల్టర్ దగ్గర పరారీలో ఉన్న నిందితున్ని పట్టుకున్న పోలీసులు. చౌడేపల్లి పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ఎక్సేంజ్ కేసులో పరారీలో ఉన్న ఎ.శివకుమార్ అనే నిందితుడు కొంతకాలంగా పరారీలో ఉన్నాడు.ఈ రోజు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు ట్రైనీ యస్.ఐ మణికంటేశ్వర రెడ్డి, సిబ్బంది వెళ్లి ముద్దాయిని అరెస్టు చేసి పుంగనూరు కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కు తరలించడం జరిగింది అని య.ఐ నాగేశ్వరరావు తెలిపారు.



# కాంతమ్మ వర్ధంతి కార్యక్రమంలో నివాళులర్పించిన టిడిపి నేతలు





**కుప్పం, రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 23:** కుప్పం నియోజకవర్గం 11వ క్లస్టర్ ఇంచార్జి కన్నన్ తల్లి కాంతమ్మ మరణించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా బుధవారం ఆమె మొదటి వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల కాంత్, ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పిఎస్. మునిరత్నం, అలాగే నియోజకవర్గంలోని నాలుగు మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంతమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంతమ్మ సేవా భావం అందరికీ ఆదర్శమని గుర్తుచేశారు. కుటుంబ సభ్యులను ధైర్యంగా ఉండాలని మనోధయాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా విభాగం నేతలు, టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.






## రాయికల్ పాఠశాల నుండి రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షకు కడకుంట్ల మన్విత కొత్తపల్లి శ్రీరామ్ బొంత శ్రీనిధి ఎంపిక







**రాయికల్ పట్టణం, అక్టోబర్ 23, ( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల్ జిల్లా రాయికల్ పట్టణ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు వైష్ణవ ఠాకురా ఫౌండేషన్ మరియు గో సేవ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి గోవిజ్ఞాన పరీక్షల నిర్వహణలో భాగంగా ఫస్ట్ లెవెల్ సెకండ్ లెవెల్ ఎగ్జామ్స్ పూర్తి చేసుకొని స్టేట్ లెవెల్ కి జగిత్యాల జిల్లా నుండి 94 మంది సెలెక్ట్ కాగా రాయికల్ లోని రెండు పాఠశాలల నుండి ముగ్గురు విద్యార్థులు స్టేట్ లెవెల్ కి ఎంపికయ్యారు. స్టేట్ లెవెల్ ఎగ్జామ్ ఈనెల 26వ తేదీన కేశవ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజ్ నారాయణగూడలో జరగనుంది. అని జగిత్యాల జిల్లా గో–సేవ ప్రముఖ్ బీరెల్లి సంతోష్ రాయికల్ ఖండ గో–సేవా ప్రముఖ్ శ్రీగద్దె సుమన్ తెలిపారుప్రభుత్వ బాలుర పాఠశాల నుండి ఎంపిక్కెన కొత్తపల్లి శ్రీరాం వివేవర్ధిని పాఠశాల నుండి ఎంపిక్కెన విద్యార్థులు దొంతశ్రీనిధి కడకుంట్ల మన్విత్ లు ఎంపిక అయ్యారు

## చెరువులను ఆక్రమణకు గురి కాకుండా చూడాలి

**చెరువుల సంరక్షణకు చర్యలు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23( రిపబ్లిక్ న్యూస్**
గురువారం రామాయంపేట పట్టణలోనీ మల్లె చెరువు,పంద చెరువు,కొత్త చెరువులలో ఆక్రమణలను స్థానిక తహసిల్దార్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ చెరువులు, కాలువలు కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, చెరువులు కాలువలు ఆక్రమణలకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. చెరువు చుట్టూ గల హద్దులను అధికారులు అడిగి తెలుసుకున్నారు.మున్సిపాలిటీ పరిధిలోని అన్ని చెరువులని పగడ్బందీగా సర్వే చేసి ఎఫ్ టి ఎల్ , బఫర్ జోన్ లలో వస్తున్న సర్వే నెంబర్స్ నెంబర్లు సబ్ డివిజన్ సహా సర్వే చేసి అందులో ఎటువంటి శాశ్వత కట్టడాలకు అనుమతులు ఇవ్వకుండా మున్సిపాలిటీ ,రెవెన్యూ ఇరిగేషన్, అధికారులు కలిసి పనిచేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజిని, ఆర్ ఐ గౌస్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ ఇందర్ చెడ్ పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం

**ముఖ్య అతిథిగా మండల ఎంఈఓ డి.రాములు**








**బషీరాబాద్ అక్టోబర్ 23(ప్రజా రిపబ్లిక్)**
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఇందర్ చెడ్ లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రవి కిరణ్ మరియు ఉపాధ్యాయులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందించిన పాఠశాలలు గ్రంథాలయాన్ని ముఖ్య అతిథులు బషీరాబాద్ మండల ఎంఈఓ డి.రాములు ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో నైతిక విలువలతో కూడిన మార్పును తెచ్చేవి మంచి పుస్తకాలే కాబట్టి విద్యార్థులు పాఠశాల గ్రంథాలయాన్ని వినియోగించుకొని చక్కగా అభివృద్ధి చెందాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామపంచాయతీ సెక్రెటరీ అర్చన గారు, అంగన్వాడి టీచర్ వినోద గారు, గ్రామ పెద్దలు శానప్ప గారు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## రక్తదానం ప్రాణదానం: డాక్టర్ సంపత్ కుమార్

**బషీరాబాద్ అక్టోబర్ 23 (ప్రజా రిపబ్లిక్)**
బషీరాబాద్ మండలం క్యాద్గిరా గ్రామానికి చెందిన కుమ్మరి తుకారం భార్య కుమ్మరి రూప ప్రసవానికి రక్తం అవసరమని డాక్టర్ సంపత్ కుమార్ ను సంప్రదించిన వెంటనే తాండూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డా.సంపత్ మాట్లాడుతూ రక్తం ఇవ్వడం వల్ల ఒక ప్రాణం కాపాడిన వారిమీ అవుతం అనీ అన్నారు. ఇప్పటి వరకు నూట అరవై మూడవసారి(163) రక్తదానం చేయడం జరిగిందని అన్నారు. డాక్టర్ సంపత్ కుమార్ కు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# రక్తహీనత, పోషణా లోపం లేని మెదక్ జిల్లాగా తీర్చిదిద్దాలి

## పోషక ఆహార నియమాలను పాటించాలి - గర్భిణీ స్త్రీలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

### పోషణ మాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వెల్లడి.

**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 23( రిపబ్లిక్ న్యూస్ )**
పోషన్ అభియాన్ జాతీయ మిషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పోషణ్ మాసం కార్యక్రమాన్ని శ్రీ శిశు సంక్షేమ శాఖ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంపూర్ణ ఆహారం, పిల్లలు ఆడుకునే బొమ్మలు, ప్రకృతిలో దొరికే ఆకుకూరలు, పిండి పదార్థాలతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ మాట్లాడుతూ రక్తహీనత, పోషణ లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలన్నారు. కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. బాల్య వివాహాలు జరిపిస్తే పెళ్లికొడుకు ,తల్లిదండ్రులు బంధుమిత్రులు అంగన్వాడి %ూచీవీ% ల ను జైల్లో ఏస్తామన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుండి ప్రసవం అయిన తర్వాత వైద్య పరంగానే కాకుండా...పోషణ పరంగా కూడా ప్రభుత్వం శ్రద్ధ పెడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్లలో ప్రతిరోజు కోడిగుడ్లు పాలు ఇస్తున్నారని... వాటి ద్వారా కడుపులో ఉన్న బిడ్డలకు పోషకాహారం అందాలని... తెల్లటి అన్నం మాత్రమే తినడం వల్ల రక్తము రాదని.. ప్రతి మహిళ ప్రసవానికి బిడ్డకు.. బిడ్డకు కనీసం మూడు సంవత్సరముల గ్యాప్ ఉండాలన్నారు గర్భిణీలు,బాలింతలు తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రంలోని పాలు గుడ్లు ఆహారం తీసుకోవాలన్నారు. చిన్నారులు, బాలింతలు, గర్భిణీలు, మహిళలు, కిషోర బాలికలను ఆరోగ్యవంతులుగా



తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పోషణ మాసం నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో భాగం గా ఆరోగ్యజీవనానికి కావాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ...మహిళలు, గర్భిణీ ల శిశువుల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు రక్త హీనత లేకుండా చూడడం లో మరింత దృష్టి పెట్టాలని....గర్భిణీ లకు ఇస్తున్న ఆహారాన్ని వారు మాత్రమే తినాలని..ఇతరులు వినియోగం చేసుకోవద్దని...నిర్ణిత గడువు లోపు తీసుకోవాలన్నారు అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్న చిన్న పిల్లలను చూసుకోవడం లో అంగన్వాడీ టీచర్లు బాధ్యత యుతం గా ఉంటారని... అందుకు వారిని అభినందించాలన్నారు.
ప్రి ప్రైమరీ విద్య కి సంబందించి.. ఎలా భోదిస్తే పిల్లల కు సులభం గా అర్ధమవుతుందో... అలాగే అంగన్వాడీ టీచర్లు చెప్పాలన్నారు. పోషణ మాసం లో భాగం గా జరిగే కార్యక్రమల ద్వారా గర్భిణీ లకు, శిశువులకి మంచి ఆరోగ్యం పట్ల అన్ని అంశాల మీద అవగాహన పెరగాలన్నారు.
వ్యక్తి గత శుభ్రత, ఐరన్ టాబ్లెట్ లు వేసుకోవడం, ఫీడింగ్



విషయం లో జాగ్రత్త ల మీద అందరికి అవగాహన ఉండాలన్నారు. గర్భిణి స్థాయి నుండి బిడ్డ కు 3 సంవత్సరాలు వచ్చే వరకు ఆ మహిళ ను జాగ్రత్త గా చూసుకుంటేనే వారి ఆరోగ్యనికి మంచి పునాది వేసినట్టు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చివరగా శ్రీ శిశు సంక్షేమ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు కలెక్టర్ అందజేశారు. బాల్య వివాహాలు నిలిపివేయాలంటూ బ్యానర్ను ఆవిష్కరించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో గర్భిణీలకు శ్రీమంత కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమం లో జిల్లా సంక్షేమ అధికారి హేమా భార్గవి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, అడిషనల్ డిఆర్డిఓ , ఎస్సీ సంక్షేమ శాఖ అధికారిని, విజయలక్ష్మి, ఎం సి హెచ్ డి .ఎం .ఈ లు, విజయనిర్మల, జయలక్ష్మి ,
జిల్లాలోని గర్భిణీ స్త్రీలు, బాలింతలు,సిడిపివోలు, సూపర్వైజర్లు, పోషణ అభియాన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# ఇది ప్రజాస్వామ్యం అంటే ఇదే నిజమైన నాయకత్వం అంటే.......

**-బి ఆర్ స్ రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కొల్లూరు వేణు**

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 24, ( రిపబ్లిక్ న్యూస్)**
సామాన్య పౌరుడు కుర్చీలో కూర్చుండగా,రిప్రజెంట్ సమర్పించగా...బి ఆర్ స్ నాయకులు రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షుడు కొల్లూరు వేణు
నిలబడి శ్రద్ధగా చదువుతున్న దృశ్యం%హెూదా ఉన్నవారు గౌరవం చూపితేనే ప్రజాస్వామ్యం బలపడుతుంది. ఇలాంటివారు ఉంటే... ప్రజల్లో విశ్వాసం పుడుతుంది, పాలనకు ప్రాణం వస్తుంది. సర్పంచ్ నుంచి మంత్రివరకు ప్రతి నాయకుడు నేర్చుకోవాల్సిన పాఠం ఇదే
పదవి శాశ్వతం కాదు%ొ%పదవిలో ఉన్నప్పుడు చేసే మంచి పని మాత్రమే శాశ్వతం
ఇదే ప్రజాస్వామ్యం యొక్క అసలైన రూపం



# నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి


**-జిల్లా కలెక్టర్ ను కోరిన ఎమ్మెల్యే అమిలినేని**



**అనంతపురం కళ్యాణదుర్గం, అక్టోబర్ 23,(రిపబ్లిక్ న్యూస్):**
గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోని కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కుమార్ ని కలసి పలు వినతిపత్రాలను అందజేశారు. నియోజకవర్గంలో ఎక్కడా కూడా సరైన రహదారులు లేక గ్రామాల్లోని ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లాలన్న ఇబ్బందులు పడుతున్నారని, బీటీపీ కాలువకు భూములు ఇచ్చిన రైతులకు వెంటనే పరిహారం అందించి కాలువ పనులు వేగంగా జరిగేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదివి సరైన ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక కూలీ పనులు చేసుకుంటున్నారని అలాంటి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశం కల్పించేందుకు తిమ్మసముద్రం ఏపీఐఐసీ భూములలో మౌళిక వసతులు కల్పించి తగిన పరిశ్రమలు ఏర్పాటు అయ్యేలా చూడాలన్నారు. రైతులకు రాయితీ ద్వారా ఆధునిక వ్యవసాయ పరికరాలు అందించాలని, ఉద్యాన పంటల పెంపకంపై మరింత ద్రుష్టి సారించి రైతులకు మామిడి, చీని ఇతర పండ్ల తోటల సాగుకు అవకాశం కల్పించాలని కోరారు. నియోజకవర్గంలో ఎక్కువగా టమోటా పండిస్తారని గిట్టుబాటు ధర లేక రోడ్ల మీద పారబోస్తున్నారని వారికోసం టమోట ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ కు విన్నవించారు. స్పందించిన జిల్లా కలెక్టర్ తప్పకుండా నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

# బాన్సువాడలో కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన

## బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ శ్రీ కాసుల బాల్ రాజ్







**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 24ప్రజా రిపబ్లిక్ న్యూస్**
బాన్సువాడ నియోజకవర్గంబాన్సువాడ పట్టణ కేంద్రంలోని తన ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ మరియు గ్రామీణ మండలం, బీర్కూర్ మండలం, మరియు నసురుల్లాబాద్ మండల కేంద్రంలో నస్రుల్లాబాద్, వర్ని మండలాల మరియు మోస్ర మండల కేంద్రంలో మోస్ర మండల కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ 155 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజక వర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ శ్రీ కాసుల బాలరాజు. పాల్గొన్న బాన్సువాడ, నసురుల్లాబాద్,బీర్కూర్, వర్ని, మోస్ర మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు. కామారెడ్డి జిల్లా మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాలేఖ్, మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, సొసైటీ చైర్మన్ ఎర్వాల కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ ఎజాస్, నాయకులు గురువినయ్, నార్ల రవీందర్, నార్ల సురేష్, పిట్ల శ్రీధర్, మోహన్ నాయక్, గోపాల్ రెడ్డి, యండి. దావూద్, నార్ల ఉదయ్, అసద్ బిన్ మొహ్సిన్, వహబ్, ఆయా మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**లబ్ధిదారుల వివరాలు....**
-బాన్సువాడ పట్టణంలోని 16 మంది లబ్ధిదారులకు రూ. /-16,01,856
-బాన్సువాడ గ్రామీణ మండలం 33 మంది లబ్ధిదారులకు రూ. /-33,03,828/హ
-బీర్కూర్ మండలం 26 మంది లబ్ధిదారులకు రూ. 26,03,016/-
-నసురుల్లాబాద్ మండలం 26 మంది లబ్ధిదారులకు రూ. 26,03,016/-
-వర్ని మండలం 40 మంది లబ్ధిదారులకు రూ. 40,04,640 /-
-మోస్ర మండలం 14 మంది లబ్ధిదారులకు రూ. 14,01,624/-
-మొత్తం 155 లబ్ధిదారులకు రూ. 1,55,17,980/-




# పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం

**జగిత్యాల జిల్లా.అక్టోబర్ 23:- రిపబ్లిక్ న్యూస్:-** జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో పోలీస్ అమరవీరుల సంస్మరణలో(పోలీస్ ఫ్లాగ్ డే) భాగంగా విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ శాఖ ప్రజలకు అందిస్తున్న సేవలపై, పోలీస్ శాఖ పనితీరు, వైర్లెస్ సెట్ ద్వారా మాట్లాడే విధానం, పోలీసు లాకప్, %ఖీ×=% రిజిస్ట్రేషన్ విధానం, సీసీ కెమెరాల పనితీరు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేసే విధానం, డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు, డయల్ 100 సేవలు, రిసెప్షనిస్ట్ పనితీరు, 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉండే డిపార్ట్మెంట్ పోలీస్ డిపార్ట్మెంట్ అని, పాత నేరస్తులను గుర్తుపట్టడానికి ఫింగర్ ప్రింట్ ద్వారా గుర్తించడం లాంటి వివిధ అంశాలపై ,పోలీసు ఆయుధాల పనితీరు, సంఘవిద్రోహ శక్తుల చేతిలో చనిపోయిన పోలీస్ అమరవీరుల గురించి, భరోసా సెంటర్, షి టీమ్ పోలీసులు, ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం విద్యార్థులకు అవగాహన కల్పించాలనే ఉదేశ్యంతో ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .విద్యార్థులు విద్యతో సమాజంలో జరుగుతున్న పరిణామాల పై అవగహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్ అంటే ఏమిటి, అది ప్రజలకు శాంతి భద్రతల విషయంలో ఏ విధంగా ఉపయోగపడుతుంది, దాని పని విధానం ఏవిధంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పోలీస్ అధికారులు తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ పోలీస్ స్టేషన్ లో ఎస్సైలు,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# కోటి సంతకాల సేకరణ ఉద్యమం ప్రారంభం





**ఎమ్మిగనూరు, అక్టోబర్, 23,(రిపబ్లిక్ న్యూస్)**
నియోజకవర్గం లో నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక, బుట్టా శివ నీలకంఠ గార్ల ఆధ్వర్యంలో రచ్చబండ - కోటి సంతకాల కార్యక్రమం ప్రారంభం రాష్ట్రంలోని వైద్య విద్యా రంగం ప్రైవేట్ బంధువుల హస్తగతం కానీయాలన్న ఉద్దేశ్యంతో ప్రస్తుత టిడిపి కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పి.పి.పి. విధానంలో ప్రైవేట్ సంస్థలకు అప్పగించి, లాభదాయక రంగంగా మార్చేయత్నం చేస్తోంది. ఈ సందర్భంగా బుట్టా రేణుక మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు 2019%-%2024 మధ్యకాలంలో రూ. 8,000 కోట్లతో 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, వైద్య విద్య, వైద్యం గ్రామీణ ప్రాంతాలకు చేరేలా ప్రణాళికలు అమలు చేశారు.
ఆయన హయాంలో ఏడు కళాశాలలు పూర్తి కాగా, మరిన్ని ఐదు కళాశాలలు పూర్తయి ప్రారంభ దశకు సిద్ధంగా ఉన్నప్పుడు, ఎన్నికల నియమావళి కారణంగా ప్రారంభం కాలేకపోయాయి. కానీ ప్రస్తుత ప్రభుత్వం ఆ ఆస్తులను ప్రైవేటు చేతుల్లోకి బదిలీ చేయడానికి ప్రణాళికలు రూపొందించడం ప్రజల వైద్య హక్కులపై దాడిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిగణిస్తోంది.
"ప్రభుత్వ కళాశాలలను రక్షిద్దాం ప్రజా వైద్య హక్కులను కాపాడుదాం" అనే నినాదాలతో గట్టిగా నినదించారు. "రచ్చబండ కోటి సంతకాల సేకరణ" కేవలం సంతకాల కార్యక్రమం మాత్రమే కాదు ఇది ప్రజా చైతన్య జాగృతి యాత్ర. ఈ ఉద్యమం ద్వారా ప్రభుత్వం పేదల హక్కులను హరిస్తే, ప్రజలే తిరిగి తమ స్వరాన్ని వినిపిస్తారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశ్వసిస్తోంది. విద్య, వైద్యం లాభం కోసం కాదు సేవ కోసం అనే తత్త్వంతో ఈ ప్రజా పోరాటం కొనసాగుతుంది, ప్రతి మండల ప్రధాన కేంద్రంలో రచ్చబండ సంతకాల కౌంటర్లు, ప్రచార వాహనాలు, బ్యానర్లు, జనజాగృతి బృందాలు ఏర్పాటు చేయాలని బుట్టా రేణుక సూచించారు. ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ స్థాయి నాయకులు కె. ఆర్ మురహరి రెడ్డి ,ఎమ్మిగనూరు మండల కన్వీనర్ బి. ఆర్ బసిరెడ్డి ,గోనెగండ్ల మండల కన్వీనర్ కె. వి కృష్ణ రెడ్డి గారు,మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్ , ఎమ్మిగనూరు పట్టణ అధ్యక్షులు కామర్తి నాగేశప్ప, రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి , రాష్ట్ర సాంస్కృతిక విభాగ ప్రధాన కార్యదర్శి రాజారత్నం , రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి కాశి రెడ్డి జిల్లా కార్యదర్శి టి. కె బందేనవాజ్ , జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, జిల్లా మైనార్టీ విభాగ ఉపాధ్యక్షులు మహబూబ్ బేగ్ , జిల్లా చేనేత అధ్యక్షులు యం.కె శివ ప్రసాద్ , జిల్లా మేధావుల ఫోరం ప్రధాన కార్యదర్శి బాబా ఖాన్ , జిల్లా మేధావుల పురం కార్యవర్గ సభ్యులు అగ్రహారం నాగిరెడ్డి , జిల్లా అంగన్వాడి విభాగ కార్యదర్శి సావిత్రమ్మ, జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు జి చిన్న , జిల్లా విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి సోమేష్ , నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి గారు, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు మాచాని సోమేష్ క్రిస్టియన్ మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్ , ఎమ్మిగనూరు నియోజకవర్గ చేనేత విభాగ అధ్యక్షులు 26వ వార్డు కౌన్సిలర్ మీసాల బండ శివ నీలకంఠ గారు,22వ వార్డు డిష్ కేశవ రెడ్డి , 2వ వార్డు కౌన్సిలర్ అంపమ్మ ,10వ వార్డు కౌన్సిలర్ సుధాకర్ , పట్టణ ఉపాధ్యక్షులు బి బజారి రెడ్డి , కోటకొండ నరసింహులు , పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, పట్టణ కార్యవర్గ సభ్యులు గురవ మాభాష, జేరు బండి రఘువీరా , పట్టణ మైనారిటీ అధ్యక్షులు రసూల్ , పట్టణ రైతు విభాగ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి , పట్టణ మహిళా విభాగ అధ్యక్షురాలు లతా రెడ్డి , పట్టణ డాక్టర్స్ విభాగ అధ్యక్షులు యూసుఫ్ గారు, పట్టణ విద్యార్థి విభాగ అధ్యక్షులు హుస్సేన్ , 3వ వార్డు ఇంచార్జ్ చేనేత మల్లి , 7వ వార్డు ఇంచార్జ్ నరసన్న , 17వ వార్డు ఇంచార్జ్ మణి గారు, 18 వ వార్డు ఇంచార్జ్ సోమేశ్ గారు, 21 వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ గారు, 25 వ వార్డు ఇన్చార్జ్ గంగులపాడు శ్రీనివాస్ రెడ్డి , 29వ వార్డు ఇంచార్జ్ పామ్ అయ్య 31 వ వార్డు ఇంచార్జ్ పాల శ్రీనివాసరెడ్డి , 33వ వార్డు ఇంచార్జ్ వడ్డే వీరేశ్ , ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బి. బసిరెడ్డి , మాజీ కౌన్సిలర్ మధు బాబు , నాయకులు కిరణ్ , అనీఫ్ , ఇబ్రహీం , వేణు , నరసింహులు , నియోజవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు నాయక్ ఎండి షరీఫ్ , జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్ , సోషల్ మీడియా సభ్యులు జస్వంత్ , తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్



# బయో మైనింగ్ పనులను పరిశీలించిన మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్





**మెట్టుపల్లి, అక్టోబర్ 23, రిపబ్లిక్ న్యూస్:-**ఈ రోజు మున్సిపల్ కమిషనర్ శ్రీ టి మోహన్ డంపింగ్ యార్డ్ లో ఉన్న బయోమైనింగ్ పనులను మరియు వేంపేట వెళ్లే రహదారిలో పిచ్చి మొక్కలను తొలగించటాన్ని పరిశీలించారు కమిషనర్ గారు మాట్లాడుతూ మెట్పల్లి పురపాలక సంఘం డంపింగ్ యార్డ్ లో బయో మైనింగ్ పనులను పరిశీలించడం జరిగిందని ఇప్పటివరకు 15% చెత్తను రీసైకిలింగ్ చేయడం జరిగిందని అందులో నుంచి ప్లాస్టిక్ను వేరు చేసి సిమెంట్ ఫ్యాక్టరీలకు పంపడం జరుగుతుందని మిగతాది ఎరువు రూపంలో వచ్చేది నాటిన మొక్కలకు నర్సరీలో ఉన్న మొక్కలకు వాడడం జరుగుతుందని తెలిపారు మరియు పట్టణంలోని నేషనల్ హైవే మరియు వార్డులలో వర్షాలకు విపరీతంగా మురికి కాలువల దగ్గర పిచ్చి మొక్కలు గడ్డి పెరిగినందున పిచ్చి మొక్కలను తొలగిస్తూ ఎప్పటికప్పుడు పట్టణము పరిశుభ్రంగా ఉంచుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో డిఈ నాగేశ్వరరావు సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ బయో మైనింగ్ సిబ్బంది పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళి అర్పించిన పోలీస్ సిబ్బంది మరియు అఖిల పక్ష నాయకులు






**మెట్ పల్లి, అక్టోబర్ 23, రిపబ్లిక్ న్యూస్ :** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ అమరవీరులకు ఘన నివాళి అర్పించారు.డీఎస్పీ అడ్లూరి రాములు, సీఐ అనిల్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త బస్టాండ్ నుండి, పాత బస్టాండ్ వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి. పాత బస్టాండ్ శాస్త్రి చౌరస్తా వద్ద పోలీస్ అమరవీరులకు నివాళులు అర్పించి పోలీస్ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు, అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు , యువత తదితరులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## భజరంగ్ దల్ కార్యకర్తలపై కాల్పులు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు

**మెట్ పల్లి, అక్టోబర్ 23 : రిపబ్లిక్ న్యూస్:-**



హైదరాబాద్ శివారు పోచారం పరిధిలో గోవులను చట్టానికి విరుద్ధంగా తరలిస్తున్న ఇబ్రహీం అనే వ్యక్తిని అడ్డుకున్న భజరంగ్ దల్ కార్యకర్తలు సోనూ సింగ్ మరియు ప్రశాంత్ సింగ్ పై ఏంఐఏం గుండాలు కాల్పులు జరపడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, గోవులను కాపుడుతున్న భజరంగ్ దల్ కార్యకర్తలపై కాల్పులు జరపడం ఇది దుర్మార్గమైన చర్య అని...హిందువుపై కాల్పులు జరిపిన ఏంఐఏం గుండాలపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి సీనియర్ నాయకుడు డాక్టర్ రఘు అన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



**మల్లాపూర్:- అక్టోబర్ 23,రిపబ్లిక్ న్యూస్:-**

కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలో ఇటీవల పలువురు మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు గురువారం మండల కేంద్రంతోపాటు చిట్టాపూర్ దామరాజు పల్లి గ్రామాలలో భాదిత కుటుంబాలను పరామర్శించారు మండల కేంద్రానికి చెందిన ఎల్లాల రాజారెడ్డి కాశవతుల నరసయ్య బద్ది రాజయ్య దామరాజు పల్లి చిట్టాపూర్ గ్రామానికి చెందిన కొండబత్తిని రవి ఇటీవల మృతి చెందారు జువ్వాడ కృష్ణారావు ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు కృష్ణారావు వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు అంతటప్పుల నరసయ్య కిసాన్ సెల్ అధ్యక్షులు ఎంచరాల చిన్నారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నూతిపెల్లి రాజమ్ సిరిపురపు రవీందర్ తదితరులు ఉన్నారు

## కోరుట్లలో గంజాయి సాగు 9 మొక్కలు స్వాధీనం...

**కోరుట్ల:- అక్టోబర్ 23:- రిపబ్లిక్ న్యూస్:-**



తేదీ 22/10/2025 రోజున సాయింత్రం ఆరు గంటలకు కోరుట్ల హాజీపూర్ లోని ఎస్కే చాంద్ అను అతని కాలి స్థలంలో తుమ్మ చెట్ల మధ్య ఉత్తరప్రదేశ్ కు చెందిన ముగ్గురు వ్యక్తులు ఒక కాళీ డ్రమ్ములో 9 గంజాయి మొక్కలను పెంచుతుండగా కోరుట్ల %SI% ఎం చిరంజీవికి నమ్మదగిన సమాచారం రాగా వారిని1) భోలా శంకర్ %S/o% బాబు లాల్, 27 సంవత్సరాలు, కులం: మౌర్య %R/o% దామన్ గంజ్, మిర్జాపూర్ జిల్లా, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం , 2) కైలాష్ కుమార్ ఏ అప్ప %S/o% లాలు, 29సంవత్సరాలు, కులం: టాకురియా %R/o% దామన్ గంజ్ గ్రామం , మిర్జాపూర్ జిల్లా, ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం , 3) సాని ఏ సన్నీ %S/o% దయ శంకర్, 26సంవత్సరాలు, కులం: టాకురియా %R/o%దామన్ గంజ్ గ్రామం, మిర్జాపూర్ జిల్లా, ఉత్తర్ ప్రదేశ్ వారిని పట్టుకుని అట్టి గంజా వారి వద్ద నుండి 90,000/- విలువ గల, 9 గంజాయి మొక్కలను... ఇద్దరూ వీఆర్ఏల సమక్షంలో మరియు.. అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి సమక్ష్యం లో స్వాధీన పరుచుకొని..వారి వద్ద నుండి రెండు మొబైల్ ఫోన్లను స్వాధీన పరుచుకుని వారిని ఈరోజు రిమాండ్కు తరలించారు... ఎవరైనా గంజాయి పండించిన అమ్మిన లేదా కొన్న వారిపై చట్టరీత్యా చర్య తీసుకోబడును అని కోరుట్ల సీఐ బి సురేష్ బాబు మీడియా ముఖాన తెలియపరిచారు

# జగిత్యాల జిల్లా లో విలేకరుల ముసుగులో అక్రమ వసూళ్లు చేస్తున్న ముగ్గురు అరెస్ట్

**మెట్టుపల్లి, అక్టోబర్ 23, రిపబ్లిక్ న్యూస్:-**

మెట్పల్లి లో విలేకరుల ముసుగులో అమాయక ప్రజలను బెదిరించి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్న ముగ్గురు వ్యక్తులను మెట్పల్లి పోలీసులు అరెస్ట్ చేశారు.

మెట్పల్లి మండలంలోని మెడిపల్లి గ్రామానికి చెందిన తారి రాజశేఖర్ (%LP% న్యూస్ యూట్యూబ్ చానల్), ఇబ్రహింపట్నం గ్రామానికి చెందిన బోడా దివాకర్ (జనం పవర్ పేపర్), మెట్పల్లి పట్టణానికి చెందిన నన్నపు రవిరాజు (విశ్వంబర వీక్లీ పేపర్) అనే ముగ్గురు వ్యక్తులు గత కొన్ని రోజులుగా విలేకరులుగా నటిస్తూ ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.

అరెస్టు అయిన వారు:

A-1: తారి రాజశేఖర్, %వా/శీ% రాజం, వయసు: 33 సంవత్సరాలు, కులం: %వాజ%-మాదిగ

చిరునామా: %ఎ.చీశీ%.4-34/5, మెడిపల్లి గ్రామం, మెట్పల్లి మండలం

A-2: బోడా దివాకర్, %వా/శీ% ఫకీర్, వయసు: 46 సంవత్సరాలు, కులం: %వాజ%-మాల, చిరునామా: %ఎ.చీశీ%.13-13/1, ఇబ్రహీంపట్నం గ్రామం %డ% మండలం

A-3: నన్నపు రవిరాజు, %వా/శీ% ధర్మరాజు, వయసు: 52 సంవత్సరాలు, కులం: బత్రాజు



చిరునామా: దుబ్బవాడ, మెట్పల్లి

పెర్కిట్ గ్రామానికి చెందిన తిరుమలశెట్టి జై బాబు తన తండ్రి నాగేశ్వరరావుతో కలిసి %ఖూ-07-ఖదీ%-2417 నంబర్ గల లారీ ద్వారా ఇసుక వ్యాపారం చేస్తుంటారు. 2025 అక్టోబర్ 21న రాత్రి 11:30 గంటల సమయంలో, మెట్పల్లి స్టేషన్ సమీపంలో లారీ ద్వారా ఇసుక రవాణా జరుగుతున్న సమయంలో, తారి రాజశేఖర్ (%LP% న్యూస్ యూట్యూబ్ చానల్), బోడా దివాకర్ (జనం పవర్ పేపర్), నన్నపు రవిరాజు (విశ్వంబర వీక్లీ పేపర్) వారి యొక్క రెండు మోటార్ సైకిల్ ల పై లారీని అడ్డగించి, "అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారని" న్యూస్ పేపర్లో రాస్తామని బెదిరించి ?10,000 డిమాండ్ చేశారు. భయంతో బాధితులు ?5,000 నగదు ఇచ్చారు. మిగిలిన ?5,000 కూడా ఇవ్వాలని నిందితులు మరింత బెదిరింపులకు పాల్పడ్డారు. అదే సమయంలో పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు అక్కడికి చేరుకోవడంతో ముగ్గురు నిందితులు తమ మోటార్ సైకిళ్లపై పరారయ్యారు.


పిర్యాది తిరుమలశెట్టి జై బాబు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు విచారణ చేపట్టి, ఈ రోజు వెంకటరావుపేట్ సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 3 మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు మరియు ?1,500 నగదు స్వాధీనం చేసుకొని, నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలిం చామని చామని విలేకరుల ముసుగులో అమాయక ప్రజలను బెదిరించి, చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని అక్రమ వసూళ్లకు పాల్పడే వ్యక్తులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోబడతాయి.ఇలాంటి చర్యలు సమాజ శాంతి భద్రతకు భంగం కలిగించేవిగా పరిగణించబడతాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇటువంటి ఘటనలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని మెట్పల్లి %SI% కిరణ్ కుమార్ తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద మధ్య తరగతి ప్రజలకు అండ.

**139 మంది లబ్ధిదారులకు గాను 46,90,500 రూపాయల విలువ గల ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు.**

**మెట్టుపల్లి, అక్టోబర్ 23, రిపబ్లిక్ న్యూస్:-**

అనారోగ్య సమస్యల వల్ల ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్య తరగతి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆదుకుంటుందని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తెలిపారు మెట్ పల్లి పట్టణ వెంకట్ రెడ్డి గార్డెన్ లో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు గారు విచ్చేసి 46 లక్షల 90 వేల 500 రూపాయల విలువ గల 139 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోరుట్ల నియోజకవర్గ వివిధ హోదాల నాయకులు కార్యకర్తల తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యం క్రీడల పట్ల పెద్దపీట వేస్తున్నారని గడిచిన 20 నెలల వ్యవధిలో సుమారు 4,70 కోట్ల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రి లో చేరి వైద్యం నిమిత్తం ఖర్చైన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయడం జరిగింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను లబ్ధిదారులు త్వరగా పూర్తి చేసుకొవాలని సూచించారు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఏ విధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయి కావున ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన ప్రతి ఒక్కరు కూడా త్వరగా ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు కాంగ్రెస్ పార్టీ




ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేద మధ్య తరగతి ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని అందులో భాగంగానే ప్రజలకు అనారోగ్య సమస్య వల్ల బాధపడుతున్న వారిని ఆర్థికంగా ఆదుకునేందుకు ఆసుపత్రిలో చికిత్స కోసం ఖర్చైనా వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం చేయడం జరుగుతుందని ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజల అభివృద్ధి సంక్షేమం గాలికి వదిలేసింది కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్నీ వర్గాల ప్రజలను అండగా నిలుస్తుందని అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కావున ప్రజలందరూ ప్రజా ప్రభుత్వాన్ని ఆదరించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కోరుట్ల పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డె ఓబన్న సేవలు ఎనలేనివి

## - వడ్డెర్ల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది







**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్23 (రిపబ్లిక్ న్యూస్)**

జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామంలో వడ్డె ఓబన్న విగ్రహావి ష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. స్వాతంత్ర్య పోరాటంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కు అంగరక్షకుడు, సైన్యాధ్యక్షుడు గా సేవలందిం చిన వడ్డె ఓబన్న వీరోచిత పోరాటం దేశ చరిత్రలో చిర స్థాయిగా నిలిచిపోయిందని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్ తదితరులు తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా జరిగిన సభలో బ్రిటీష్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిన వడ్డె ఓబన్న యోధుడిగా గుర్తింపు పొందారు. ఎమ్మెల్యే రామరాజగోపాల్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వడ్డెర్ల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు అమలు చేస్తూ, యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో అవకాశాలు కల్పిస్తున్నట్టు తెలిపారు.

ఎంపీ కేశినేని శివనాథ్ వడ్డె ఓబన్న త్యాగం వడ్డెర్ల సమాజా నికి ప్రేరణగా నిలుస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తు న్నట్టు అన్నారు. కేడీసీసీబ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్



తక్కువ వడ్డీ రుణాలు, స్వయం ఉపాధి అవకాశాల ద్వారా ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో ప్రభుత్వాలు జోరుగా ముందడు గు వేస్తున్నట్టు తెలిపారు.

ఈ కార్యక్రమానికి పలు విశిష్ట నేతలు, కమిటీ సభ్యులు, గ్రామస్థులు హాజరై విగ్రహానికి పూలమాలలు కూర్చుతూ నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.